www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | ఆదివారం 04-12-2022 | సంపుటి : 04 | సంచిక :92 | పేజీలు : 4 | వెల : రూ 3-00



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి B.A.L.L.B
ఆళ్లగడ్డ
9440232308,9494498787

# 'బీసీల వెనుకబాటుకు కారణం చంద్రబాబే'

అమరావతి: జయహో బీసీ మహాసభపై వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతల సమావేశం శనివారం..తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో జరిగింది. ఎంపీలు, విజయసాయిరెడ్డి, ఆర్ కృష్ణయ్య, మంత్రులు జోగి రమేష్, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హాజరయ్యారు.

సామాజిక న్యాయం జగన్‌కే సాధ్యం: జోగి రమేష్

ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, ఈ నెల 7న జయహో బీసీ మహా సభకు వివిధ హోదాలో ఉన్న బీసీ ప్రజా ప్రతినిధులు 80 వేలకు పైగా హాజరవుతారని తెలిపారు. సామాజిక న్యాయం జగన్‌కే సాధ్యమని, ఈ మూడున్నరేళ్లలోనే చాటి చెప్పారన్నారు. బీసీలంతా తలెత్తుకుని తిరిగేలా గౌరవం ఇచ్చారని అన్నారు.

బీసీలకు అత్యంత ప్రాధాన్యత: ఆర్. కృష్ణయ్య

ఎంపీ ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ, గతంలో ఏ సీఎం చేయని విధంగా వైఎస్ జగన్ బీసీలకు న్యాయం చేశారన్నారు. దేశానికి వెన్నెముక అయిన బీసీలకు సీఎం జగన్ అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అభివృద్ధి అంటే అధికారంలో వాటా ఇవ్వడం, సంక్షేమ పథకాలు అమలు చేయడమే. బీసీల విషయంలో సీఎం ఇదే చేస్తున్నారని కృష్ణయ్య అన్నారు.

### జయహో బీసీ మహాసభపై వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతల సమావేశం



చంద్రబాబు అబద్దాలను నమ్మే పరిస్థితులు లేవు : మంత్రి వేణు గోపాలకృష్ణ

మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ, వెనుక వరసలో ఉన్న బీసీలను సీఎం జగన్ ముందుకు తెచ్చారన్నారు. పేదరికం పెద్ద రోగం కాబట్టి విద్య అనే ఆయుధం అందించారన్నారు. బీసీల వెనకబాటుకు ప్రధాన కారణం చంద్రబాబు. బీసీలను విద్య కోసం విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం బీసీలను బాబు వాడుకున్నారు. ఈ నెల 7న 80 వేల మంది బీసీలు ఒకే వేదిక పైకి రాబోతున్నారు. చంద్రబాబును చూస్తే మాకు ఇదేం ఖర్మ అని బీసీలు అనుకుంటున్నారు. చంద్రబాబు అబద్దాలను నమ్మే పరిస్థితులు రాష్ట్రంలో లేవు" అని మంత్రి వేణుగోపాలకష్ణ అన్నారు.

## చంద్రబాబు హెరిటేజ్ ఏపీలో ఉంది.. ప్రభుత్వం ఏనాడైనా ఇబ్బంది పెట్టిందా?: మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ఈనాడు, ఆంధ్రజ్యోతి తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాయని ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. పెట్టుబడులు ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయంటూ అసత్య ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరరాజా ప్రతినిధులు ఇతర ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఇక్కడి నుంచి వెళ్లిపోయినట్లా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఏదో రకంగా బద్నాం చేయాలిని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈమేరకు మంత్రి అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు కోసం ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారు. ఎల్లోమీడియా ఎన్ని జాకీలు పెట్టినా చంద్రబాబు లేవలేరు. చంద్రబాబుకు చెందిన హెరిటేజ్ వ్యాపారం ఏపీలో ఉంది. ఆయనను ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం ఏనాడైనా ఇబ్బంది పెట్టిందా?. పారిశ్రామిక వేత్తలకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రభుత్వం ఇబ్బంది పెడితే ప్రియ, ఈనాడు, ఆంధ్రజ్యోతి ఎలా నడుస్తున్నాయి?. ఈ ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలన్న దురుద్దేశంతోనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అమర్నాథ్ వ్యాఖ్యానించారు.



## రాష్ట్రం నుంచి కంపెనీలను వైకాపా తరిమేస్తోంది: చంద్రబాబు

అమరావతి: రాజకీయ ప్రత్యర్థుల్ని వేధించడం కోసమే జగన్ ప్రభుత్వం రాష్ట్ర ప్రతిష్టను, సామర్థ్యాన్ని నాశనం చేస్తోందని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంతో ఉద్యోగావకాశాలు, ఆర్థిక వ్యవస్థ రెండింటినీ చంపేసి వైకాపా తన లక్ష్యాన్ని నెరవేర్చుకుంటోందని మండిపడ్డారు. ఈ మేరకు చంద్రబాబు



ట్విటర్‌లో వైకాపా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. పరిశ్రమలను ఆకర్షించేందుకు రాష్ట్రాలు ఒకదానితో మరొకటి పోటీ పడుతుంటే, వైకాపా మాత్రం కంపెనీలను తరిమికొడుతోందని ఎద్దేవా చేశారు. భూములను వెనక్కి తీసుకోవడం, దాడులతో వేధించడం, అనుమతులు నిరాకరించడం వంటి చర్యలతో ఏపీ ప్రతిష్టను రోజురోజుకీ దిగజారుస్తోందని విమర్శించారు. ప్రజలిచ్చిన అధికారానికి ద్రోహం చేసిన జగన్.. రాష్ట్రంలో క్షమించరాని తప్పులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనిషి రూపంలో ఉన్న ఈ రాక్షసుడు చరిత్ర హీనుడుగా మిగిలిపోతారని దుయ్యబట్టారు. రాయలసీమలో 4 దశాబ్దాల కాలంలో దాదాపు లక్ష కుటుంబాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించి రాష్ట్రానికే గర్వకారణంగా అమరరాజా సంస్థ నిలిచిందన్నారు. బిలియన్ డాలర్ కంపెనీ ఇప్పుడు తన సొంత రాష్ట్రాన్ని విడిచిపెట్టి సుమారు రూ.9,500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి తెలంగాణకు తరలిపోయిందన్నారు. ఏపీలో ఉన్న పరిశ్రమకు విద్యుత్ సరఫరా నిలిపివేసి వైకాపా ప్రభుత్వం కక్ష సాధింపులకు దిగిందని చంద్రబాబు మండిపడ్డారు.

## రెండు రోజుల పర్యటనకు రాష్ట్రపతి

విజయవాడ, డిసెంబర్ 3, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల పర్యటన కోసం ఆదివారం ఆంధ్రప్రదేశ్‌కు రానున్నారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారి ఏపీలో పర్యటించనున్నారు. ఆదివారం విజయవాడలో పౌర సన్మానం కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం విశాఖలో నేవీడే ఉత్సవాలకు హాజరవుతారు. సోమవారం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుంటారు. ఆదివారం ఉదయం 8 గంటలకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ఢిల్లీలో బయలుదేరి ఉదయం 10గంటల15 నిమిషాలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. ఆ తర్వాత పోరంకి చేరుకుని రాష్ట్రప్రభుత్వం ఏర్పాటుచేసిన పౌర సన్మానానికి



హాజరవుతారు. అనంతరం రాష్ట్రపతి గౌరవార్థం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన అధికారిక విందులో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల తర్వాత గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకుంటారు. సాయంత్రం విశాఖలో జరిగే నేవీడే ఉత్సవాలకు హాజరవుతారు. రక్షణ దళాల సుప్రీం కమాండర్ గా ముఖ్య అతిథిగా హాజరై, విన్యా సాలను తిలకిస్తారు. ఆదే వేదికపై నుంచి.. రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారు. డిసెంబర్ 5వ తేదీ సోమవారం ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శనం చేసుకుంటారు. అక్కడి గోశాలను సందర్శిస్తారు. పద్మావతి మహిళా విశ్వవిద్యా లయం విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. తిరుపతి నుంచి మధ్యాహ్నం బయలుదేరి నేరుగా ఢిల్లీకి వెళ్తారు. రాష్ట్రపతి పర్యటన కోసం రాష్ట్రప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పర్యటనలో ఎటువంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అవసరమైన చర్యలను పోలీసులు చేపడుతున్నారు. రాష్ట్రపతి ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ద్రౌపది ముర్ము ఆంధ్రప్రదేశ్‌కు వచ్చారు. సీఎం జగన్ తన నివాసంలో ముర్ముకు తేనేటి విందు ఇచ్చారు. ఆ తరువాత జరిగిన వైసీపీ ఎంపీలు ? ఎమ్మెల్యేల సమావేశంలో తనకు మద్దతు ఇవ్వాలని ముర్ము కోరారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ పార్టీ ఎంపీలు..ఎమ్మెల్యేల సమావేశంలోనూ ముర్ము పాల్గొన్నారు. ఇప్పుడు రాష్ట్రపతి హోదాలో ముర్ము రాష్ట్రానికి వస్తున్నారు. విశాఖపట్టణం వేదికగానే రాష్ట్రంలో రక్షణ రంగం, జాతీయ రహదారులకు సంబంధించిన పలు అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపనలు చేస్తారు. వీటిలో కర్నూలులో నేషనల్ ఓపెన్ ఏయిర్ రేంజ్, ఎన్టీఆర్ స్వగ్రామం క్రిష్ణా జిల్లా నిమ్మకూరులో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అడ్వాన్స్డ్ నైట్ విజన్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ ఉన్నాయి. రాయచోటి ? అంగల్లు జాతీయ రహదారి సెక్షన్ తో పాటుగా కర్నూలు నగరంలో ఆరు లేన్లుగా విస్తరించిన రోడ్లతో పాటు, మదిగుబ్బ- పుట్టపర్తి హైవే విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి ఇప్పటికే సీఎం జగన్ అధికారులతో సమీక్షించారు.

## ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో ముగిసిన ఈడీ తనిఖీలు

గుంటూరు: ఎన్ఆర్ఐ ఆస్పత్రి, దానికి అనుబంధంగా ఉన్న మెడికల్ కాలేజీలో ఈడీ తనిఖీలు ముగిసాయి. మొత్తం 27 గంటలపాటు జరిపిన సోదాల్లో కీలక డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకుంది ఈడీ. గతంలో ఆస్పత్రిలో జరిగిన అవకతవకలపై ఈడీ అధికారులు విచారణ చేపట్టారు. దీనికి సంబంధించి ఎన్ఆర్ఐ ఆస్పత్రికి డైరెక్టర్లగా వ్యవహరించిన పలువుర్ని విచారించారు. గతంలో అక్కినేని మణి, బసవరాజు, చీఫ్ ఫైనాన్సింగ్ ఆఫీసర్ నళినిమోహన్‌తో పాటు 25 మందిని ఈడీ విచారించింది. ఎన్ఆర్ఐ ఆస్పత్రుల్తో నిధులు సొంత ఖాతాలకు మళ్లినట్లు ఈడీ గుర్తించింది. కోవిడ్ సమయంలోనూ అడ్వాన్స్ పేమెంట్లకు సంబంధించి అవకతవకలు జరిగాయి. దొంగ ఇన్వాయిస్ పత్రాలతో నిధులను పక్కదారి పట్టించడంతో భవన నిర్మాణానికి సంబంధించి కోట్ల రూపాయలు గోల్‌మాల్‌పై అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేశారు.



## పార్లమెంట్ సమావేశాలకు రాహుల్ గాంధీ దూరం..!



దిల్లీ: 'భారత్ జోడో యాత్ర'కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. వచ్చే వారం నుంచి జరగబోయే పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు జైరాం రమేశ్, దిగ్విజయ్ సింగ్ వంటి పార్టీ సీనియర్ నేతలు కూడా ఈ సమావేశాలకు హాజరుకావట్లేదని కాంగ్రెస్ వర్గాల సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో జోడో యాత్రకే అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని హస్తం పార్టీ అధిష్ఠానం భావిస్తోందని సదరు వర్గాలు పేర్కొన్నాయి. అందుకే, శీతాకాల సమావేశాలను పక్కనబెట్టి మరీ.. సీనియర్ నాయకులు యాత్రలోనే కొనసాగాలని నిర్ణయించినట్లు తెలిపాయి. ఇదిలా ఉండగా.. శీతాకాల సమావేశాల ప్రారంభానికి ముందు కాంగ్రెస్ కీలక సమావేశానికి సిద్ధమైంది. శనివారం సాయంత్రం 4 గంటలకు అగ్రనేత సోనియా గాంధీ అధ్యక్షతన పార్టీ వ్యూహాత్మక కమిటీ సమావేశం కానుంది. ఈ భేటీలో రాజ్యసభలో ప్రతిపక్ష నేతను ఎన్నుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేసిన సమయంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత పదవికి రాజీనామా చేశారు. పార్టీ 'ఒకే వ్యక్తి.. ఒకే పదవి' నిబంధన మేరకు ఆయన ఈ బాధ్యతల నుంచి వైదొలిగారు. దీంతో శీతాకాల సమావేశాలకు నూతన ప్రతిపక్ష నేతను ఎన్నుకోవాల్సిన అవసరం ఏర్పడింది. అయితే, ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఈ సమావేశాలు పూర్తయ్యేవరకు ఖర్గేనే ప్రతిపక్ష నేతగా కొనసాగించాలని పార్టీ భావిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ, ఇందుకు ఏకాభిప్రాయం కుదరకపోతే.. ప్రతిపక్ష నేత పదవికి ఎంపీలు చిదంబరం, దిగ్విజయ్ సింగ్, జైరాం రమేశ్ పేర్లు వినిపిస్తున్నాయి. డిసెంబరు 7వ తేదీ నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

## ఎన్నికల విధుల నుంచి తప్పించమని ఉపాధ్యాయులే అడిగారు: మంత్రి బొత్స



శ్రీకాకుళం: ఉపాధ్యాయుల కోరిక మేరకే వారిని ఎన్నికల విధుల నుంచి తప్పించామని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని..సీఎం ఇచ్చిన హామీలన్నీ నెరవేస్తున్నారని తెలిపారు. శ్రీకాకుళంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి సీదిరి అప్పరాజు, పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ నెల 7న విజయవాడలో జరిగే 'జయహో బీసీ' మహాసభను విజయవంతం చేయాలని బొత్స పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఓడిపోతామనే భయంతోనే ఎన్నికల విధుల నుంచి టీచర్లను తప్పించారని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అంటున్నారని దానిపై మీ స్పందనేంటి? అని ఓ విలేకరి ప్రశ్నించగా.. "ఆయనను వచ్చి టీచర్లను అడగమనండి. ఉపాధ్యాయులే 'సార్.. మాకు ఏవిధమైన విధులు ఉండకూడదు. బోధించడం తప్ప ఏవిధమైన కార్యక్రమాలు మాకు అప్పగించొద్దు' అని రిక్వెస్ట్ చేశారు. దానిని పరిగణనలోకి తీసుకొనే ఉపాధ్యాయులకు మేం వెసులుబాటు కల్పించాం. మా నాయకుడు జగన్ చెప్పిన మాదిరి రాష్ట్రంలో చేసిందే చెప్తున్నాం.. చేయబోయేదీ చెప్తున్నాం" అని బొత్స అన్నారు.

# సంపాదకీయం

ఆదివారం 04-12-2022

## చీలిక ఓట్లతోనే గెలుపు ధీమా

గుజరాత్ ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత షా, బీజేపీఅగ్రనేత ఎల్కే అద్వానీల స్వరాష్ట్రమే కాకుండా, బీజేపీ మార్క్ రాజకీయాలకు, డెవలప్మెంట్ నమూనాకు, రోల్ మోడల్ గా నిలిచిన రాష్ట్రం. అలాగే, జాతీయ స్థాయిలో బీజేపీ ఎదుగుదలకు, ఉత్తర ప్రదేశ్ తొలి కేంద్ర బిందువు అయితే, కమలదళం కలను సాకారం చేసిన రాష్ట్రం గుజరాత్. నరేంద్ర మోడీ నాయకత్వంలోగుజరాత్ మోడల్ నినాదంతోనే, 2014 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. మాడు పదుల చరిత్రను తిరగ రాసింది. మూడు దశాబ్దాలలో తిలిసారిగా. లోక్ సభ బీజేపీ, మిత్ర పక్షాలతో కలిసి ఎన్డీఏ కూటమిగా పోటీ చేసినా, సొంతగానే సంపూర్ణ మెజారిటీ సాధించింది. ఈ అన్నిటినీ మించి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో మోడీ 'హ్రట్రిక్' కు రేపటి గుజరాత్ ఎన్నికల ఫలితాలు కీలకం కానున్నాయి. అలాగే, మొదటి సారిగా గుజరాత్ లో త్రిముఖ పోటీ జరుగుతోంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో పాటుగా, ఆమ్ ఆద్మీ పార్టీ ( ఆప్) కూడా సీరియస్ ఎన్నికల బరిలో నిలిచింది.అయితే ఇటు పాతికేళ్ళకు పైగా, ర్రాష్ట్రంలో అధికారంలో ఉన్న కమల దళాన్ని, ఇన్నేళ్ళుగా ప్రతిపక్షంలో ఉన్నా, గత ( 2017) అసెంబ్లీ ఎన్నికల్లో 40 శాతం పైగా (41.44) ఓట్లు, 77 సీట్లతో బలమైన ప్రతిపక్షంగా నిలించిన హస్తం పార్టీని తట్టుకుని ఆప్' ఏ మేరకు ప్రభావం చూపుతుంది అనేది చూడవలసి ఉందని పరిశీలకులు అంటున్నారు. ఇంతవరకు ఆప్ చేస్తున్న విస్తరణ ప్రయత్నాలు ఒక్కపంజాబ్ లో తప్ప ఇంకెక్కడా ఫలించలేదు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 8 ఎనిమిదిన ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వతగానీ, గుజరాత్లో చీపురు (ఆప్ చిహ్నం) బలమేమిటో తేలదు. కానీ, ఈ సంవత్సరం ప్రారంభంలో జరిగిన 'పంజాబ్' అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ఊపు మీదున్న ఆప్ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ప్రధాన ప్రత్యర్ధి పార్టీలు,బీజేపీ, కాంగ్రెస్ కు గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా, అధికారంలోకి రావడం ఖాయం అన్న విశ్వాసంతో ముందుకు సాగుతోంది.జాతీయ అధ్యక్షుడు, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ చాలా ముందునుంచే గుజరాత్ పోల్స్ పై ఫోకస్ పెట్టి, పెద్ద ఎత్తున ప్రచారం సాగించారు. మోడీ గుజరాత్ మోడల్ పేరున దేశంలో కాషాయ జెండా ఎగరేస్తే, కేజ్రీవాల్ ఢిల్లీ మోడల్ పేరున గుజరాత్ లో తమ జెండా ఎగరేసే ప్రయత్నం చేస్తున్నారు. ఉచిత విద్యుత్, మహిళకు నెలకు వెయ్యి రూపాయల పెన్షన్, మెరుగైన ఉచిత విద్య, వైద్య సదుపాయాల వంటి ఉచిత హామీలతో గుజరాతీలను ఆకట్టుకునే గట్టి ప్రయత్నమే కేజ్రీవాల్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కూడా ఉచిత వరాల మీదనే దృష్టి కేంద్రీకరించింది.అయితే, 2017 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలహీన పడిందని పరిశీలకులు భావిస్తున్నారు.పటేల్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ సహా ఇంచుమించుగా ఓ డజను మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు.బీజేపీ,ఆప్ పార్టీలతో పోలిస్తే, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలోనూ కొంత వెనక బడింది. భారత్ జోడో యాత్రలో ఉన్న రాహుల గాంధీ మొక్కుబడిగా రెండు మూడు రోజులు ప్రచారంలో పాల్గొన్నారే తప్ప.పెద్దగా మనసు పెట్టి ప్రచారం సాగించలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత జరుగతున్న తొలి ఎన్నికల్లో, హుషారుగా ప్రచారంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక వాద్రా, ఇతర ముఖ్యనేతలు కొంతవరకు ప్రచారంలో పాల్గొన్నా,మోడీ, షాల ప్రచార హోరుతో పోటీ పడలేక పోయారనే, పరిశీలకులు బావిస్తున్నారు. మరోవంక ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా,బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర బీజేపీ సీనియర్ నాయకులు ఎన్నికల ప్రకటకు ముందు నుంచే సుడిగాలి పర్యటనతో రాష్ట్రాన్ని చుట్టేశారు. అదలా ఉంటే, ప్రధాని నరేంద్ర మోడీని రావణాసురుడితో పోలుస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు గుజరాత్ ఎన్నికల ప్రచారాన్ని మరింతగా వేడెక్కించాయి. ఆయన వ్యాఖ్యలను కమలనాథులు తప్పుబట్టారు. గుజరాత్ పుత్రుడిని కాంగ్రెస్ అవమానిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్లో జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు.ఎన్నికల వేడిని తట్టుకోలేకనే కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే మాట తూలారని, ప్రధానమంత్రిని రావణునితో పోల్చారని అమిత్ మాలవీయ ట్వీట్లో ఖండించారు. ఖర్గే మాట్లాడిన వీడియోను కూడా షేర్ చేశారు. మౌత్ కా సౌదాగర్ నుంచి 'రావణ్' వరకూ కాంగ్రెస్ అనేక సార్లు విమర్శలు చేస్తూ గుజరాత్ను, గుజరాత్ పుత్రుడిని పదేపదే అవమానిస్తోందని అన్నారు. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడుతాయి.గుజరాత్ లో మరోసారి బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రీ పోల్ సర్వేలు చెపుతున్న జోస్యాలను రాజకీయ పరిశీలకులు కూడా సమర్ధిస్తున్నారు. ఓ పక్క నుంచి ఆప్ మరో వైపు నుంచి 13 ముస్లింల ఆధిపత్యం ఉన్న 13 కీలక స్థానల్లో ఎంఐఎం కాంగ్రెస్ పార్టీ ఓటుకు గండికొడతాయని, ఫలితంగా గత ఎన్నికల్లో గెలిచిన 99 స్థానాలు అదనంగా మరో 20 నుంచి 25 స్థానల్లో విజయం సాధించి, బీజేపీ మరో సారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని అంటున్నారు. ఈ ఎన్నికల కోసం 788 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 స్థానాలు ఉన్నాయి. వీటిలో 142 జనరల్ కాగా..17 ఎస్సీ, 23 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేస్తున్న 1621 మంది అభ్యర్థుల్లో 330 మందిపై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ వెల్లడించింది. క్రిమినల్ కేసులు ఉన్న వాళ్లలో 61 మంది అభ్యర్థులతో ఆప్ ఫస్ట్ ప్లేస్ లో ఉంది. కాంగ్రెస్ నుంచి 60 మంది, బీజేపీ నుంచి 32 మంది క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

# 2024 లక్ష్యంగా రాజకీయ అడుగులు...

విజయవాడ, డిసెంబర్ 3, ఏపీ రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతూ కుతూహలంతో కూడిన ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ఏడాదిన్నర సమయం ఉండగానే తాము చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం వరుస కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అదేసమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రధాన ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో విస్తృతంగా పర్యటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. వచ్చే ఎన్నికల్లో సింగిల్ హ్యాండ్తో అధికారం చేపట్టే సత్తా వున్నా విపక్షాలను కలుపుకుని, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలకుండా చేసి.. వైసీపీని గద్దె దింపుతానని హూంకరించారు. పవన్ కల్యాణ్ పర్యటన అలా ముగిసిందో లేదో ఇటు టీడీపీ అధినేత చంద్రబాబు రంగంలోకి దిగారు. 'ఇదేం ఖర్మరా.." అంటూ తనదైన శైలిలో ప్రభుత్వాన్ని ఎండగడుతూ జిల్లాల పర్యటన మొదలు పెట్టారు. రోడ్ షోలలో చంద్రబాబు ప్రసంగాలు తన ఒరిజినల్ స్టైల్కి భిన్నంగా సాగుతుండడం విశేషం. ఇలాంటి ప్రభుత్వం అధికారంలో వుండడం రాష్ట్రం చేసుకున్న ఖర్మ అన్న సందేశాన్ని చంద్రబాబు ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా గత మూడున్నరేళ్ళలో చేపట్టిన కార్యక్రమాలను, ప్రకటించిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల పేరిట ప్రభుత్వ పథకాలను ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటి, రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా సెల్వమణి స్పెషల్ అట్రాక్షన్గా నిలుస్తున్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఎక్కడ జరిగినా రోజా తనదైన శైలిలో పాల్గొంటున్నారు. విద్యార్థినులతో కలిసి స్టెప్పులేస్తూ వారిని ఉత్సాహపరుస్తున్నారు. తాజాగా రాజమహేంద్రవరంలోనూ ఆమె డ్యాన్స్ చేసి ప్రేక్షకులను ఉత్తేజ పరిచారు. శ్రీ వెంకటేశ్వరా ఆనం కళాకేంద్రంలో జగనన్న స్వర్ణోత్సవ సంబరాలలో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సంబరాలను ప్రారంభించారు. దీనిలో భాగంగా ఒక చిన్నారి జాన పద నృత్యానికి స్టెప్పులు వేస్తుండగా ఆ బాలికతో కలిసి రోజా ఇలా కాసేపు చిందులేశారు. పనిలో పనిగా విపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్పై విరుచుకుపడ్డారు. ఇలాంటి నేతలుండడం ఏపీ చేసుకున్న ఖర్మ అంటూ తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు రోజా.షెడ్యూలు ప్రకారమే జరిగితే 2024 ఏప్రిల్, మే నెల్లో ఏపీ అసెంబ్లీకి ఎన్నికలొస్తాయి. ఓ ఆరు నెలల ముందు ఎన్నికల మూడ్ రావడం సహజంగా చూస్తుంటాం. కానీ ఏపీలో ఏడాదిన్నర ముందే ఆ వాతావరణం ఏర్పడుతోంది. ఓ వారం ప్రభుత్వ కార్యక్రమాల హడావిడి కనిపిస్తే.. రెండోవారం పవన్ కల్యాణ్, మూడో వారం చంద్రబాబు, నాలుగోవారం బీజేపీ ఇలా వరుస రాజకీయ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మరోవైపు జనం చెంతకు చేరేందుకు పాలక, ప్రతిపక్షాలకు చెందిన నేతలు తమకు తోచిన మార్గంలో ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. దాదాపు 400 రోజుల పాటు ప్రజల్లో తిరిగేందుకు టీడీపీ నేత, మాజీ మంత్రి నారా లోకేశ్ సిద్ధమవుతున్నారు. జనవరి 2023 నుంచి సుమారు 400 రోజుల పాటు పాదయాత్ర చేయబోతున్నట్లు లోకేశ్ ప్రకటించారు. మేరకు లోకేశ్ పార్టీ వర్గాలతో మాట్లాడిన వీడియో సోషల్ మిడియాలో బాగా సర్కులేట్ అయ్యింది. తన తండ్రి చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నుంచి లోకేశ్ పాదయాత్ర ప్రారంభించబోతున్నారు. దాదాపు అన్ని జిల్లాలు (కొత్త జిల్లాలు) కలిసేలా పాదయాత్ర రూట్ని లోకేశ్ టీమ్ ప్రిపేర్ చేస్తున్నట్లు సమాచారం. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం దాకా లోకేశ్ పాదయాత్ర కొనసాగబోతోంది. ప్రతీరోజూ 20 నుంచి 30 కిలోమీటర్ల మేరకు నడిచేలా లోకేశ్ పర్యటన ఖరారవనున్నట్లు తెలుస్తోంది. పాదయాత్ర అమరావతి ఏరియా గుండా కొనసాగే తరుణంలో ఆ ప్రాంతం నుంచి రాజధాని తరలించే వైఎస్ జగన్ ప్రభుత్వ యత్నాలను ఎండగట్టేలా, ముఖ్యంగా మంగళగిరిలో తన ప్రాబల్యం పెంచుకునేలా లోకేశ్ కార్యాచరణ రూపొందించుకుంటున్నట్లు సమాచారం.ఇక ఓవైపు తాను నటిస్తున్న సినిమాలు పూర్తి చేస్తూనే ఇంకోవైపు రాష్ట్రంలో పర్యటనలు కొనసాగిస్తున్నారు పవన్ కల్యాణ్. ఇటీవల గుంటూరు జిల్లా ఇప్పటం రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల పరామర్శకు వెళ్ళిన పవన్ కల్యాణ్.. తన వాహన శ్రేణిని అనుమతించకపోవడంతో తన సోదరుడు చిరంజీవి గాడ్ ఫాదర్ సినిమాలో చేసిన విధంగా దాదాపు మూడు కిలో మీటర్లు నడిచి మరీ బాధితుల దగ్గరికి వెళ్ళారు. ఈ కార్యక్రమంతో పొలిటికల్ మైలేజీ రావడంతో దానికి కొనసాగింపుగా మరోసారి ఇప్పటం వెళ్ళారు పవన్ కల్యాణ్. ఇప్పటం బాధితులకు తనవంతు సాయంగా ఒక్కో కుటుంబానికి మూడు లక్షల రూపాయలను పంపిణీ చేశారు. ఇంకోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు 'ఏం ఖర్మరా' అంటూ జనం మధ్యకు చొచ్చుకు వెళుతున్నారు. అయితే చంద్రబాబు ప్రస్తావిస్తున్న ఓ అంశం అందరినీ ఆలోచింప జేస్తోంది. మరోసారి ఓటమి పాలైతే 2024 ఎన్నికలే తనకు ఆఖరి ఎన్నికలు కావచ్చంటూ ఆయన చేస్తున్న ప్రకటన పలు రకాల ఇంటర్ప్రిటేషన్లకు అవకాశం ఇస్తోంది. చంద్రబాబు ప్రకటన తన వయస్సును దృష్టిలో పెట్టుకుని చేస్తున్నారా లేక దాని వెనుక సెంటిమెంటు రగిలించే వ్యూహమా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. చంద్రబాబు వయస్సు 72 ఏళ్ళు. 2024 ఎన్నికల నాటికి ఆయన వయస్సు 74 ఏళ్ళకు చేరుతుంది. చిన్నా చితక ఆరోగ్య సమస్యలు, పెద్దగా దురలవాట్లు లేని చంద్రబాబు ఇప్పటికీ యాక్టివ్గానే వున్నారు. కానీ 2024లో ఓటమి పాలైతే ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆయన వయస్సు 79 ఏళ్ళకు చేరుతుంది. సో.. ఆ వయస్సులో యాక్టివ్ పాలిటిక్స్ చేయడం ఒకింత కష్టమే. దానిని దృష్టిలో పెట్టుకునే చంద్రబాబు 2024లో ఓటమి పాలైతే తనకవే ఆఖరు ఎన్నికలన్న సెంటిమెంటును రగిలిస్తున్నారని పలువురు భావిస్తున్నారు.2019లో విజయం సాధించిన తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దూకుడు పెంచారు. టీడీపీని నిర్వీర్యం చేసే వ్యూహాలు అమలు చేశారు. అదే క్రమంలో మరోసారి టీడీపీ ఓడిపోయి, పదేళ్ళపాటు జగన్ సీఎంగా వుంటే.. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీ ఉనికి ప్రశ్నార్థంలో పడే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. చంద్రబాబు లెగసీని ఆయన తనయుడు లోకేశ్ చేజిక్కించుకోకపోతే ఆ పరిస్థితి జగన్ మోహన్ రెడ్డికి అనుకూలంగా పరిణమించే ఛాన్సెస్ బలంగా వున్నాయి. ఇది అంచనా వేయడం వల్లనే తన వ్యక్తిగత ఇమేజీ పెంచుకోవడంతోపాటు పార్టీ శ్రేణులకు చంద్రబాబు తర్వాత తాను బలమైన నేతగా ఎదుగుతానన్న భరోసా ఇచ్చేందుకే లోకేశ్ 400 రోజుల పాదయాత్రకు ప్లాన్ చేస్తున్నారని పలువురు విశ్లేషిస్తున్నారు. 2024లో జగన్ను గద్దె దింపేందుకు చంద్రబాబు సర్వ శక్తులు ఒడ్డడం ఖాయమని ఆయన ప్రకటనలే చాటుతున్నాయి. టీడీపీ సింగిల్గా వైసీపీని ఓడించే సత్తా లేదని భావిస్తే విపక్షాల ఓట్లు చీలకుండా వుండేందుకు పవన్ కల్యాణ్తో జత కట్టే దిశగానూ చంద్రబాబు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే విశాఖపట్నం ఉద్రిక్తత తర్వాత విజయవాడ చేరుకున్న పవన్ కల్యాణ్ను చంద్రబాబు అనూహ్యంగా కలిశారు. సంఘీభావం ప్రకటించారు. ప్రత్యర్థికి ప్రత్యర్థి తనకు సన్నిహితుడన్న ధోరణిలో చంద్రబాబు ముందుకు వెళుతున్నారు. అదేసమయంలో 2019లో విభేదించిన బీజేపీ నేతలను సైతం చంద్రబాబు కలుస్తున్నారు. ఆగస్టు నెలలో ఢిల్లీ వెళ్ళిన చంద్రబాబు మొహమాటం లేకుండా ప్రధాని మోదీతో కాసేపు మాట్లాడారు. ఇద్దరు పక్కకు వెళ్ళి మరీ ముచ్చటించుకున్నారు. నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ భేటీలో పాల్గొనేందుకు చంద్రబాబు వెళ్ళినపుడు ఈ పరిణామం చోటుచేసుకుంది. న్యూఢిల్లీలో డిసెంబర్ 5వ తేదీన ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగే జీ20 సమావేశానికి అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులకు ఆహ్వానం అందింది. ఇందులో భాగంగా తెలుగుదేశం, వైఎస్సార్సీపీ అధినేతలైన చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ ఇద్దరినీ కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. రాష్ట్రపతి భవన్లో జరిగే ఈ కార్యక్రమంలో ఈ ఇద్దరు రాజకీయ ప్రత్యర్థులు ఒకే వేదిక పంచుకోబోతున్నారు. ఏపీలో రాజకీయం వేడెక్కుతున్న తరుణంలో ఇద్దరూ కలిసి ప్రధాని అధ్యక్షతన జరగనున్న కార్యక్రమంలో ఒకే వేదిక పంచుకోనుండటం ఆసక్తి రేకెత్తిస్తోంది. ఈ ఆసక్తి మాట కాస్త పక్కన పెడితే ఏడాది పాటు జీ20 గ్రూపునకు సారథ్యం వహిస్తున్న తరుణంలో ఏడాది కాలంపాటు పలు కార్యక్రమాల నిర్వహణకు నరేంద్ర మోదీ సర్కార్ సిద్ధమవుతోంది. దీనిపై చర్చించేందుకు దేశంలో గుర్తింపు పొందిన పార్టీల అధ్యక్షుల అభిప్రాయాలను తీసుకోవాలని మోదీ భావించారు. అందుకే డిసెంబర్ 5 భేటీని ఏర్పాటు చేశారు. అయితే, ఈ భేటీలో ప్రధాని మోదీతోపాటు పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు పాల్గొంటారు. దీనిని ఏపీలో రాజకీయ పార్టీల పునరేకీకరణకు చంద్రబాబు వినియోగించుకునే అవకాశాలు పుష్కలంగా వున్నాయి. ముఖ్యంగా బీజేపీకి దగ్గరయ్యేందుకు, ఏపీలో మూడు పార్టీల కూటమి రూపొందించేందుకు చంద్రబాబు ప్రాధాన్యతనివ్వ వచ్చని, ఆ దిశగా బీజేపీ నేతలతో సమాలోచనలు జరపవచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. డిసెంబర్ 5 భేటీ ఓ రకంగా ఏపీ పాలిటిక్స్లో గేమ్ ఛేంజర్ కావచ్చన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఏపీలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఏడాదిన్నర కాలంలో ఎలాంటి మార్పులు జరిగి, 2024లో ఎలాంటి ఫలితాలు వస్తాయన్నది ఆసక్తి రేపుతోంది.

## హామీలను అమలు చేయని జగన్ ప్రభుత్వం

కర్నూలు రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ఏ ఒక్కరు సంతోషంగా లేరని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు.కల్లూరులోని గౌరు నివాసం వద్ద ఇదేం-ఖర్మ మన రాష్ట్రానికి పోస్టర్ ను గౌరు చరిత,వెంకట రెడ్డి దంపతులు విడుదల చేసి అర్బన్ 20వ వార్డు ధనలక్ష్మి నగర్ లో ఇదేంఖర్మ - మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్ జగన్ ప్రజలు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తా అని చెప్పి నిరుద్యోగ యువతరం మోసం చేశారని, మహిళల పట్ల అఘాయిత్యాలు పెరుగుతున్న పట్టించుకోవడంలేదని, రైతు ప్రభుత్వంగా చెప్పుకునే వైఎస్ జగన్ రైతుల ఆత్మహత్యలు చేసుకున్న పంట నష్టం వచ్చిన రైతుల గురించి ఆలోచన చేయడం లేదని రానున్న రోజుల్లో ప్రజలే వైఎస్ జగన్ గద్దె దించుతారని గౌరు చరిత అన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నంద్యాల లయన్స్ క్లబ్ నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం సంయుక్త నిర్వహణలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం బాలాజీ కాంప్లెక్స్ లో దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు జిల్లా వైద్య విధాన పరిషత్ కోఆర్డినేటర్ డాక్టర్ జఫరుల్లా,కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ పనిల్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రమోహన్, కూరా ప్రసాద్, కోశాధికారి రత్నకుమార్,ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ నంద్యాల అధ్యక్షురాలు డాక్టర్ నాగమణి,రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ వసుధ, రాష్ట్ర ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, నంద్యాల ఐఎంఏ మహిళ విభాగం కార్యదర్శి డాక్టర్ మాధవి, ఉపాధ్యక్షురాలు డాక్టర్ సుసుమ, లయన్స్ క్లబ్ ప్రాంతీయ చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు గోళ్ల సుదర్శనం, నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సుబ్బారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమణయ్య, కార్యదర్శి చలపతి, ఉపాధ్యక్షులు వెంకటరావు , మాజీ అధ్యక్షులు హనీఫ్ ఖాన్, లయన్స్ క్లబ్ సభ్యులు బాబురావు, బాలా అకాడమీ రవీంద్ర,యూసఫ్ ,రామకృష్ణుడు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 350 మంది దివ్యాంగులకు నూతన వస్త్రాలను, దీర్ఘకాలిక జబ్బులకు నెలవారి మందులు, మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్ పేద దివ్యాంగ మహిళకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవం ప్రతి ఏటా వెయ్యి మందితో నిర్వహించేవారమని, ఈసారి 350 మందితో నిర్వహించామని, ప్రతినెల 150 నుండి 200 మంది దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. దివ్యాంగులకు ఏ సమస్యలు వచ్చినా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. రమణయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తున్నాయని అయితే వీరి సంక్షేమానికి కేటాయించే బడ్జెట్ నిధులు పెంచాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు సరైన అన్నం కూడా పెట్టలేని వైసీపీ ప్రభుత్వం

అనంతపురం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విద్యా వ్యవస్థ పై గొప్పలు చెప్పాకోవడం తప్ప చేసింది సూన్యం అంటున్నారు ప్రతిపక్షం పార్టీలు... అనంతపురం జిల్లా సింగనమాల మండల పరిధిలో కస్తూరి బాలికల పాఠశాలలో విద్యార్థులకు సరైన అన్నం కూడా పెట్టలేకపోతున్నారని టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ బండారు శ్రావణి అన్నారు...రాష్ట్ర విద్యావ్యవస్థ సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి కనిపించట్లేదా అని ప్రశ్నించారు పిల్లలు అందరికి మంచి ఆరోగ్యం అందించాలని మరోసారి ఇలాంటి సంఘటలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పేద విద్యార్థుల పై వైసీపీకి సిత్తశుద్ధి లేదు అంటున్న జనసేన నేతలు మండిపడ్డారు. తుతూ మంత్రాంగ మంత్రి ఎమ్మెల్యేలు వచ్చి విద్యార్థులను తల్లితండ్రులను పరామర్శించి వెళ్లారు తప్ప... కనీసం వైద్యం ఖర్చులు కూడా చెల్లించుకుండా వెళ్ళిపోయ్యారని జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేశారు... తప్పిదం ప్రభుత్వం చేసి పేద పిల్లలు తల్లితండ్రులుకు వైద్యం ఖర్చులా అంటూ జనసేన నాయకులు హెద్దేవా చేశారు...ఇది మన జగన్ రెడ్డి గొప్ప పరిపాలన అంటూ మండిపడ్డారు.

# సియం వైఎస్ జగన్ సభలకు రెండోరోజు అపూర్వ స్పందన



కడప /పులివెందుల డిసెంబర్ 03 ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటలో భాగంగా రెండవ రోజు శనివారం పులివెందులలో జరుగు వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇడుపులపాయ నుండి హెలికాప్టర్ లో ఉదయం 9.18 గం బయలుదేరి ఉదయం 9.32 గం.లకు పులివెందులకు రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేరుకున్నారు ముఖ్యమంత్రితో పాటు హెలికాప్టర్ లో కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు లు వున్నారు హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ , ఎమ్మెల్సీ లు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఇస్సాక్ బాషా , జిల్లా ఎస్పీ అన్బు రాజన్, జేసి సాయికాంత్ వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీన, పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి,నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రా రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్ర నాథ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, పులివెందుల మున్సిపల్ వైస్ చైర్మన్ యస్ .మనోహర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైఎస్సార్సిపి జిల్లా జనరల్ సెక్రెటరీ. బండి రమణా రెడ్డి , వైఎస్సార్సిపి నాయకులు వై యస్ అభిషేక్ రెడ్డి,వై యస్ మాధనమోహన్ రెడ్డి,జెడ్పిటిసి రవి కుమార్ రెడ్డి ,హ్యాండ్లూమ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గిరిరాజు నాగేష్, తదితరులు ఉన్నారు

# సియం వైఎస్ జగన్ ఔదార్యం



కడప వివిధ వ్యాధులతో బాధపడుతున్న అనంతపురానికి చెందిన ఓ రైతు, పులివెందులకు చెందిన ఇద్దరు చిన్న పిల్లల మెరుగైన వైద్య కోసం రెండు కుటుంబాలకు

### ఇద్దరు చిన్నారుల చికిత్సకు ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారుఅనంతపురం జిల్లా, నార్పల మండలం, గూగుడు గ్రామానికి చెందిన జగన్మోహన్ రెడ్డి అనే రైతు బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్నట్లు భార్య శివజ్యోతి తమ ముగ్గురు పిల్లలతో సౌమ్య,హరిప్రియ,యామిని లతో కలసి శనివారం పులివెందుల హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి ని కలసి అర్జీ సమర్పించారు. నవంబర్ 12 నుండి ఆస్టర్ సి.ఎం.ఇ బెంగళూరు హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నా భర్తకు రూ. 20 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారని, మీరే ఆదుకోవాలని ముఖ్యమంత్రి కి విన్నవించింది. అనంతరం వారితో మాట్లాడిన ముఖ్యమంత్రి తక్షణమే రూ. 2లక్షలు మీ అకౌంట్ లోకి వేస్తామని,పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరించి చికిత్స అందిస్తామని భరోసా కల్పించారుపులివెందుల లో నివసిస్తున్న కె శివకుమార్, టైలరింగ్ చేసుకుంటూ భార్య జి.వరలక్ష్మి గృహిణిగా ఇద్దరు పిల్లలు 8ఏళ్ల హైందవ్ , 5ఏళ్ల కుషల్ లతో జీవనం సాగిస్తున్నామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

### ఒకరిపై పరిస్థితి విషమం

అలమూరు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ 216 నెంబర్ జాతీయ రహదారిపై గౌతమి బుద్ధ బ్రిడ్జి సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు అవ్వగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపారు. వారి వివరాల ప్రకారం హైదరాబాదు నుండి రాజమహేంద్రవరంకు ఏడుగురు ప్రయాణికులతో వెళుతున్న కారు ఏటుగట్టు సమీపంలో గల కల్వర్టు గోడను ఢీ కొనడంతో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాలు అవ్వగా వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. గాయపడిన వారిని హైవే అంబులెన్స్ లో రాజమహేంద్రవరం తరలించారు. కాగా హైవే అధికారులు ఏర్పాటు చేసిన రక్షణ గడ్డర్స్ లేకపోతే కారు కాలువలోకి పల్టీ కొట్టి భారీ ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు తెలిపారు. ప్రమాద స్థలాన్ని ఆలమూరు ఎస్సై ఎస్ శివప్రసాద్ పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కడప-రేణిగుంట మధ్య హైవేకు గ్రీన్ సిగ్నల్

కడప డిసెంబర్ 3,షోలాపూర్-చెన్నై ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా కడప-రేణిగుంట మధ్య ఉన్న ఎన్‌హెచ్ 716ను నాలుగు లేన్ల జాతీయ రహదారిగా విస్తరించాలని కేంద్రం నిర్ణయించింది. ఈ రహదారి విస్తరణపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గురువారం ఓ ట్వీట్ చేశారు. పశ్చిమ?తూర్పు ప్రాంతాలను అనుసంధానిస్తూ షోలాపూర్?చెన్నై ఎకనామిక్ కారిడార్‌ను ఏర్పాటు చేస్తారు. దీనికి రవాణా సౌకర్యం మరింత సులభతరం చేసేందుకు ఎన్‌హెచ్ 716ను విస్తరించనున్నారు. ఎన్‌హెచ్ 716 పూర్తైతే కడప, అన్నమయ్య జిల్లాలను రేణిగుంట ఎయిర్‌పోర్టుతో కనెక్టవిటీ ఏర్పడుతుంది. అంతే కాకుండా నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు, చెన్నై పోర్టు షోలాపూర్‌కి కూడా కనెక్టివిటీ ఉంటుంది. దీని ఫలితంగా షోలాపూర్ తయారైన వస్తువులు సులువుగా రవాణా చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. దీని వల్ల ఈ రోడ్డు విస్తరించిన ఉన్న ప్రాంతాల్లో అనుబంధ పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం భావిస్తోంది. గతి శక్తి ప్రాజెక్టులో భాగంగా ఎన్‌హెచ్ 716ను డెవలప్ చేయనున్నారు. 120 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను రూ. 1,500.11 కోట్లతో పూర్తి చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ రోడ్ విస్తరణకు 1,066 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంటుంది. ఈ బాధ్యతను రాష్ట్రానికి అప్పగించింది కేంద్రం. రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయాలని టార్గెట్‌గా పని చేస్తోంది. రెండు ప్యాకేజీలుగా దీన్ని పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ప్యాకేజీ1 కింద వచ్చే ప్రాంతాలుః- కడప నుంచి ప్రారంభమై... బకర్‌పేట, ఒంటిమిట్ట, పెదపల్లె, నందలూర్, రాజంపేట, ఓరంపాడు వరకు. ప్యాకేజీ2 కింద వచ్చే ప్రాంతాలుః- పుల్లంపేట, ఒవ్వరపల్లి, అయ్యపురెడ్డి పల్లి, కోడూరు, శెట్టిగుంట, బల్లుపల్లె, మమండూరు రేణిగుంట వరకు రెండో ప్యాకేజీ కింద డెవలప్ చేస్తారు.

## ఉగాది నాటికి విలేజ్ క్లినిక్స్..

విజయవాడ, డిసెంబర్ 3, ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకువచ్చింది. ఎప్పటికప్పుడూ ఇందులో మార్పులు చేస్తూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో మరో అడుగు ముందుకేసిన జగన్ సర్కార్.. ఆరోగ్య శ్రీ సేవల కోసం ప్రత్యేక యాప్ తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా యాప్ ఉండాలని సూచించారు. ఆరోగ్య శ్రీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న సీఎం.. ఆరోగ్య శ్రీ సేవల విషయంలో ఏదైనా తప్పులు జరిగితే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్?ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏ వ్యాధికి ఏ ఆసుపత్రిలో చికిత్స లభిస్తుందో వివరాలన్నీ బాధితులకు తెలియాలన్న ముఖ్మయంత్రి.. ఆసుపత్రి లొకేషన్‌తో పాటు డైరెక్షన్ చూపేలా యాప్ లో మ్యాప్స్ అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఆరోగ్య శ్రీ సేవల విషయంలో తప్పులుంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. సేవల్లో నాణ్యత లేకపోవడం వంటి అంశాలపై దృష్టి పెట్టాలి. డయాలసిస్ పేషెంట్లకు సేవలందించేందుకు 108 వాహనాలు వినియోగించుకోవాలి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి. ఇందుకోసం తగిన స్థాయిలో సన్నద్ధం కావాలి. ఉగాది నాటికి విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలు పూర్తి చేయాలి. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రి గురించి గైడ్ చేయాలి.కాగా.. సీఎం జగన్.. మరోసారి మంచి మనసు చాటుకున్నారు. అన్నమయ్య జిల్లా పర్యటనలో నాలుగో దశ జగనన్న విద్యా దీవెన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ఓ బాలుడి పరిస్థితి చూసి చలించిపోయారు. మొహ్మద్ అలీ అనే బాలుడు దీర్ఘకాలిక వ్యాధితో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకుని వెంటనే బాధిత బాలుడి తల్లికి ఆర్థిక సహాయం చేయాలని ఆదేశించారు. నెలవారి పెన్షన్ వచ్చేలా చూడాలని, చిన్నారికి మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

## పచ్చటి మొక్కల మధ్య గంజాయి

ఒంగోలు, డిసెంబర్ 3,ఆ గట్టున..ఈ గట్టున ..గంజాయి గుప్పుమంటోంది. పొడి..తడి..లిక్విడ్ నానా రూపాల్లో సరిహద్దులు దాటేస్తోంది సరుకు. ఎంత నిఘా పెట్టిన గంజాయి మాఫియాకు మాత్రం కళ్లెం పడ్డంలేదు. ఇది కాదనలేని నిజమే. డ్రగ్స్ డాన్‌లను మించిపోతున్నారు గంజాయి స్మగర్లు, పుష్ప సినిమా ప్రభావమో.. లేక డగ్స్ డాన్ వెబ్‌సిరీస్ ఎఫెక్టో తెలియదు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారుల మూకుమ్మడి దాడులు, తనిఖీలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న స్మగర్లు, గంజాయి మత్తు గాళ్లు.. ఇళ్లల్లోనే దుకాణం పెట్టేస్తున్నారు. పెరట్లోనే గంజాయిని పూల మొక్కల్లా పెంచేస్తున్నారు.తాజాగా మార్కాపురం పట్టణంలో ఓ ఇంట్లో పోలీసులు గంజాయి మొక్కల్ని గుర్తించడం కలకలం రేపింది. మార్కాపురం పట్టణంలోని బాపూజీ కాలనీలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం కావడంతో సిబ్బందితో కలిసి దాడి చేయగా గంజాయి మొక్కలు వెలుగు చూశాయి. అనంతరం ాఇః పోలీసులకు సమాచారం అందించగా వారు సైతం సంఘటన స్థలానికి చేరుకొని గంజాయి మొక్కలుగా నిర్ధారించుకున్నారు. దాసరి దానమ్మ, దాసరి పేరయ్య ఇంట్లో సాగు చేస్తున్న మూడు గంజాయి మొక్కలను గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కనిగిరి శివ అనే ప్రధాన అనుమానితుడు పోలీసుల రాకతో పరారయ్యారు. అతని కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పట్టణంలోని ఓ ఇంట్లోనే గంజాయి మొక్కల సాగు వెలుగు చూడటంతో పోలీసులు సైతం నివ్వెర పోయారు. ఈ గంజాయి మొక్కల ద్వారా సేకరించిన గంజాయిని కాలేజీ విద్యార్థులకు, యువతకు పంపిణీ చేస్తున్నట్టు అనుమానిస్తున్నారు పోలీసులు.గంజాయిపై ఉక్కుపాదం మోపాలని డిసైడ్ అయిన ప్రభుత్వం.. ఆపరేషన్ పరివర్తన్ కార్యక్రమంతో ఏజెన్సీ వాసుల్లో చైతన్యం తీసుకొచ్చింది. పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా గ్రామాల్లో పర్యటించి గంజాయి సాగు చట్ట వ్యతిరేకం అని చాటిచెప్పారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని.. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలు ఇస్తుందని భరోసా ఇచ్చారు. దీంతో గిరిజనులు గంజాయి సాగును వదిలేశారు. కానీ కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఈ మత్తు యవ్వారం సీక్రెట్‌గా నడుస్తూనే ఉంది.

# ఏపీలో కాపు కాసేదెవరు...

కాకినాడ, డిసెంబర్ 3, ఏపీలో ఎన్నికల వాతావరణం కనిపిస్తోంది. ఇంకా ఏడాదిన్నర సమయం ఉన్నా కానీ ఇప్పటి నుంచే అధికార-విపక్షాలన్నీ ఎన్నికల సమరంలో గెలుపు కోసం వ్యూహాలు రచిస్తున్నాయి. అందులో భాగంగా ఇప్పుడు 'కాపు' రాజకీయం మొదలైంది. ఎన్నికలు వస్తున్నాయంటేనే చాలు కొత్త కొత్త విషయాలు తెర మీదకి వస్తాయి. 2014 ఎన్నికల టైమ్ లో ప్రత్యేక హోదా కీలకంగా మారడంతో టీడీపీ అధికారాన్ని అందుకొని చంద్రబాబు కొత్త రాష్ట్రానికి తొలి సీఎం అయ్యారు. 2019 ఎన్నికల్లోనూ మళ్లీ ప్రత్యేకహోదానే పార్టీలకు ఆయువుపట్టుగా మారింది. అధికారాన్ని అందిస్తే ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం వైఖరి మారుస్తామని వైసీపీ అధినేత జగన్ చెప్పడంతో ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారు. అయితే ఇప్పుడు 2024 అసెంబ్లీ ఎన్నికలకు ప్రత్యేకహోదా పక్కన పెట్టేసి రాజధాని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై అన్నిపార్టీలు దృష్టి పెట్టాయని భావించారు. కానీ ఇప్పుడు ఆ లిస్ట్ లో మరొకటి కూడా చేరింది. అదే కాపు ఓట్లు. ఏపీ రాజకీయాల్లో కాపు ఓటర్లు కీలకం. 15శాతం ఓటు బ్యాంక్ ఉండటంతో వీరి మద్దతు అన్ని పార్టీలకు అనివార్యమైంది. అయితే ఇప్పటి వరకు కాపులకు ఏ పార్టీ ఏం చేసిందన్న చర్చ మొదలైంది. గతకొన్నేళ్లుగా కాపు వర్గం రిజర్వేషన్ కోసం ఉద్యమాలు చేస్తోంది. అయితే ఇప్పటివరకు ఏ పార్టీ కూడా రిజర్వేషన్ కల్పించడంలో విజయం సాధించలేకపోయింది. 2017లో అప్పటి సీఎం చంద్రబాబు కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదించినా కేంద్రం తిరస్కరించింది. వెనకబడిన తరగతుల కింద ఆతర్వాత జనరల్ కేటగిరిలోనూ 5 శాతం రిజర్వేషన్ కోసం టీడీపీ చేసిన ప్రయత్నాలకు సుప్రీంకోర్టు సైతం అడ్డుకట్టవేసింది. అప్పటి నుంచి కాపు రిజర్వేషన్ తీరని కలగా మారిపోయింది. ఇప్పుడు మళ్లీ ఆ అంశాన్నే హైలెట్ చేస్తోంది కాపు వర్గం. చంద్రబాబు ఓటమికి కాపురిజర్వేషన్ అమలు కాకపోవడం వల్లేనన్న టాక్ ఉంది. అందుకే ఇప్పుడు వారిని తమవైపు తిప్పుకునేందుకు చంద్రబాబు వ్యూహరచన చేస్తున్నారు. అందులో భాగంగానే కాపుసామాజిక వర్గానికి చెందిన జనసేన అధినేతని రంగంలోకి దింపారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో పవన్ కల్యాణ్ కాపు ప్రస్తావన తరచూ తీసుకురావడమే కాకుండా వైసీపీ కాపు నేతలను టార్గెట్ చేస్తూ విమర్శలు-ఆరోపణలకు దిగుతున్నారు. జగన్ సర్కార్ కాపు సామాజిక వర్గానికి ఏం చేసిందో చెప్పాలని కూడా నిలదీశారు. అంతేకాదు జనసేన పార్టీ కాపు వర్గాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్న వాదనలు కూడా ఉన్నాయి.అటు టీడీపీ ఇటు జనసేనే కాదు బీజేపీ కూడా కాపు ఓట్ల కోసం కుస్తీ పడుతోంది. గత ఎన్నికల్లో జగన్ కి మద్దతుగా నిలిచిన కాపు వర్గాన్ని ఈసారి తమవైపు తిప్పుకునేందుకు కాపు రిజర్వేషన్ని మళ్లీ తెరపైకి తెచ్చింది బీజేపీ. ఇప్పటికే ఆపార్టీ నేత కన్నాలక్ష్మీనారాయణ సీఎం జగన్ కి లేఖ కూడా రాశారు. విపక్షాలన్నీ కాపుజపం చేయడంతో అధికారపార్టీ అలర్ట్ అయ్యింది. ఇంతకుముందు ప్రభుత్వాలు చేయనివి జగన్ అధికారంలోకి వచ్చాక జరిగాయని గుర్తు చేస్తూ ఆపార్టీలోని కాపునేతలు జయహో బీసీ ఆత్మీయసమ్మేళనానికి పిలుపునిచ్చారు. కాపు నేస్తం పథకంతో మహిళలకు అందిస్తోన్న చేయూతతో పాటు అన్ని స్థాయిల్లోనూ కాపులకు ప్రాధాన్యం ఇస్తూ పదవులను కట్టబెడుతోన్న విషయాన్ని తెలిసేలా ఈ సమావేశంలో కాపు నేతలు వివరించనున్నారు. అంతేకాదు భవిష్యత్ లో కాపువర్గానికి జగన్ సర్కార్ ఏం చేయబోతోందన్న విషయాన్ని కూడా ప్రస్తావించనున్నారట. 2019ఎన్నికల్లో పశ్చిమగోదావరిజిల్లాలో 34 సీట్లు వైసీపీకి వచ్చాయంటే అందుకు కారణం కాపువర్గమేనన్న టాక్ ఉంది. అందుకే ఇప్పుడు ఆ ఓట్లని చీల్చేందుకు టీడీపీ-జనసేనలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని జగన్ సర్కార్ గుర్తించింది. దాన్ని అడ్డుకునేందుకే ఇప్పుడు జయహో బీసీ మహాసభని నిర్వహిస్తోందని రాజకీయవర్గాల్లో చర్చ. మరి ఈ సభ ఎవరికి అనుకూలంగా మారుతుందన్నది రానున్న ఎన్నికలు డిసైడ్ చేస్తాయి.

# కొల్లేరుకు కోళ్ల వలస



**కడప నుంచి కొల్లేరుకు పందెం కోళ్ళు**

**కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్న పందెం రాయుళ్లు**

**అప్పుడే జోరు అందుకున్న సంక్రాంతి హడావుడి**

విజయవాడ పపంచ ప్రసిద్ధి గాంచిన కొల్లేరు సరస్సుకు విదేశాల నుండి పక్షులే కాదు ఇప్పుడు ఏకంగా కోళ్ళు కూడా వలస వచ్చాయంటే ఆశ్చర్యపోనవసరం లేదు. నిజమే. కడప నుండి కైకలూరు కు పందెం కోళు ్ళ వచ్చాయి. వీటిని -కొనుగోలు చేసేం దుకు పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఎప్పుడూ లేని విధంగా ఎక్కడెక్కడి నుండో కోళ్ళు ఈ ప్రాంతానికి రావ టం ఏంటా అని పలువురు ఆశ్చర్యపోతున్నారు. ఒక్కసారి కొల్లేరుకు కోళ్ళు వలస ఎలా వచ్చాయో పరిశీలిద్దాం.సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీ స్థాయిలో కోడి పందేలు నిర్వహిస్తారు. అసలు సంక్రాంతి పండగంటేనే కోళు ్ళ, పందెంరాయుళ్ళు. ఆయా ప్రాంతాలలో వెలిసే బరులు. గతం కంటే భిన్నంగా ఇపుడు కోడి పందేలు కూడా సంప్రదాయంగా మారాయని పందెం నిర్వాహకుల మాట. చాల మంది ఈ ప్రాం తంలో కోళ్ళు పెంచి వాటిని పందేలకు సిద్ధం చేస్తారు. వాటికి పెట్టే ఆహారం ఎలా ఉంటుందో తెలిస్తే ఆశ్చర్య పోవలసిందే. బాదంపప్పు, జీడిపప్పు దగ్గరనుండి గుడ్లు వరకు వాటికి అందిస్తూ ప్రతిరోజూ వ్యాయామం తప్పనిసరిగా చేయిస్తారంటే పందెం కోళు ్ళ ఏ స్థాయిలో సిద్ధమవుతున్నాయో అర్థమవుతుంది. ఇదంతా సంవత్సరం ముందునుండే బడాబాబులు పందెం కోళ్ళు రెడీ చేస్తూ ఉంటారు. కానీ కొందరు పందెం వేయాలని ఆసక్తి ఉన్నా అలాంటి కోళ్ళు దొరకని పరిస్థితి. ఇప్పుడు అలాంటి వారందరికీ ఇదో సదావకాశం. కడప నుండి కైకలూరుకు వందలాది కోళ్ళను తీసుకు వచ్చారు. 5వేల నుండి 25వేల వరకు ఆ కోళ్ళు ధర పలుకుతున్నా వీటిని చాలామంది కొనుగోలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు. బహిరంగ మార్కెట్లోలాగానే కైకలూరు ఏలూ రు బజారులో కోళ్ళబజారును ఏర్పాటు చేశారు. ఇది కోస్తాప్రభ బృందానికి బుధవారం సాయంత్రం కనిపించిన దృశ్యం. అమ్మకందారులనే విషయం అడుగగా కడప నుండి వచ్చామని ఆయా ప్రాంతాలలో ఈ కోళ్ళ అమ్మ కాలు చేపడుతున్నామని పెట్టిన గంట వ్యవధిలోనే కోళ్ళన్నీ అమ్ముడు పోతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## జనవరి రెండో తేదీ నుండి 11వ తేదీ వరకు 10 రోజులు పాటు వైకుంఠ ద్వార దర్శనం

తిరుమల తిరుమలలో జనవరి రెండో తేదీ నుండి 11వ తేదీ వరకు 10 రోజులు పాటు వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నారు. అయితే టికెట్లు కలిగిన భక్తులకు మాత్రమే స్వామివారి దర్శన భాగ్యం వుంటుంది. ఎలాంటి టోకలు లేకపోయినా భక్తులను తిరుమలకు అనుమతిస్తాం, కానీ దర్శనం కల్పించలేమని టీటీడీ ఈవో ధర్మారెడ్డి వెల్లడించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు టిటిడి ఈఓ ధర్మారెడ్డి.. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఇఓ మాట్లాడుతూ గత ఏడాది లాగానే ఈ ఏడాది కూడా పదిరోజులు పాటు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించునున్నట్లు తెలిపారు.. జనవరి రెండవ తేదీ నుండి 11వ తేదీ వరకు పది రోజుల పాటు వైకుంఠ ద్వారం ద్వారా రోజుకు 83 వేల మంది భక్తులకు దర్శన భాగ్యం కల్పించబోతున్నట్లు వివరించారు..ఇందు కోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన 9 కౌంటర్లు ద్వారా రోజుకు 50 వేల మంది భక్తులకు సర్వదర్శనం టోకెన్లు కేటాయించే విధంగా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా రోజుకు 25వేలు చొప్పున 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల కోటా విడుదల చేయనున్నట్లు తెలియజేశారు...

# పేదలకు భారంగా ధరలు పెరుగుదల



**తగ్గించకపోతే పోరాటం ఉధృతం**

**టిడిపి నేత వియస్ అమీర్ బాబు**

కడప డిసెంబర్ 03 సియం జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఆహార ధాన్యాలు నిత్యవసర వస్తువులు ధరలు పేద ప్రజలకు భారంగా మారాయని, అక్రమార్జనధ్యేయంగా ప్రతి వస్తువుపై అధిక ధరలు పెంచి పరిపాలన సాగిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి వివిఎస్ అమీర్ బాబు జగన్మోహన్ రెడ్డి పాలన పై ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇదేం కర్మ రాష్ట్రానికి పిలుపునందుకొని 15వ డివిజన్ శివానందపురము నందు డివిజన్ ఇన్చార్జి కొండా సుబ్బయ్య ఆధ్వర్యంలో క్లస్టర్ ఇంచార్జి అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వి ఎస్ అమీర్ బాబు రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి. పాల్గొన్నారు. కరెంట్ బిల్లులు చెత్త పన్ను ఇంటి పన్ను నీటి పన్ను పెంచి ఆర్థికంగా మోయలేని భారాన్ని మోపారని.25 లక్షల పక్కా గృహాలు నిర్మించి ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇస్తామని చెప్పి మోసం చేశారని. ఒంటరి మహిళ వయోవృద్ధులు వికలాంగులు ఇస్తున్న పెన్షన్లను అనేక ఆంక్షలు పెట్టి రద్దు పరచాలని పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను సైతం లేకుండా చేశారని ఇదేం కర్మ రాష్ట్రానికనే కార్యక్రమాన్ని చంద్రబాబు చేపట్టడం స్వాగతిస్తున్నామని చెప్పారు స్వచ్ఛందంగా మిస్డ్ కాల్ ద్వారా ప్రజల చంద్రబాబుకు తెలియపరుస్తూ తప్పకుండా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కావాలని జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గ పాలన అంతం కావాలని ప్రజలు చాపనార్థాలు పెడుతున్నారని తెలిపారు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆమీర్ బాబు తెలిపారు. ప్రతి ఇంటి యజమాని జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను ఇదేనీకర్మ రాష్ట్రానికనే కార్య క్రమనీ ప్రజాస్వాందన ద్వార జగన్ కుగుణపాఠం నేర్పుతుందని అన్నారు.12వ డివిజన్ ఇంచార్జి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి నగర జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు నగర ఉపాధ్యక్షుడు కొండ సుబ్బయ్య బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నాదెల దస్తగిరి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి దూదే కుల నజీర్ నాయకులు కొమ్మలపాటి సుబ్బరాయుడు గన్నెపాటి మల్లేష్ రాయుడు జల తోటి జయకుమార్ మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మురికినాటి సునీత పార్వతి జనార్ధన్ రెడ్డి ఒకటే డివిజన్ ఆంజనేయులు కిరణ్ కుమార్ యాదవ్ యువ నాయకుడు కొండా రాజా క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ కుమార్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



## అధికారం కోసం రాజన్న బిడ్డలు తహతహ

కడప, డిసెంబర్ 3, రాష్ట్రాలు వేరైయా మా దారులు ఒక్కటే. మా మాట కూడా ఒక్కటేనంటున్నారు ఆ అన్నాచెల్లెళ్లు. పార్టీలు వేరైనా తండ్రి ఆశయాల కోసం పనిచేస్తున్నామంటున్న ఆ అన్నాచెల్లెళ్లు మాది ఒంటరిపోరని రాజకీయ పార్టీలకే కాదు నేతలకు కూడా స్పష్టం చేస్తున్నారు. ఇంతకీ ఎవరా అన్నాచెల్లెళు ్ల అంటే వైఎస్ జగన్.. వైఎస్ షర్మిల. ఏపీ సీఎం జగన్ ప్రతిపక్షాలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సొంతంగా పార్టీ పెట్టుకున్నారు. ఒంటరిగానే పోరాడతానని మరోసారి స్పష్టం చేశారు. ఈ మాటల వెనక ఉన్న మ్యాటర్ ఏంటంటే 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఏపీలో అధికారాన్ని అందుకున్న జగన్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాజకీయవేడి రోజురోజుకి పెరిగిపోతోంది. టీడీపీతో మొదలైన అధికారపార్టీ యుద్ధంలో ఇప్పుడు జనసేన, బీజేపీ , కమ్యూనిస్ట్ లు కూడా చేరారు. పదేపదే విపక్షాలన్నీ జగన్ అవినీతిని ఎత్తి చూపించడమే కాకుండా బీజేపీతో దొంగచాటుగా పొత్తుపెట్టుకుందని ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా టీడీపీ ఈ విషయంలో కాస్తంత దూకుడుగా వ్యవహరిస్తోంది. అవినీతి స్కాంల నుంచి తప్పించుకునేందుకు జగన్ మోదీతో చేతులు కలిపి ఏపీని నాశనం చేస్తున్నారని ఆరోపణలు చేస్తోంది.అటు జనసేన కూడా ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో వైసీపీ విఫలమైందని తిట్టిపోసింది. ఎందుకు మోదీని జగన్ నిలదీయడం లేదని ప్రశ్నించింది. ఏపీలో బీజేపీ-వైసీపీ తెరచాటున చేతులు కలిపాయని నిన్నగాక మొన్న కమ్యూనిస్ట్ నేత నారాయణ కూడా విమర్శించారు. ఇలా రోజురోజుకి విపక్షాల విమర్శలు తీవ్రస్థాయికి వెళ్లడంతో వైసీపీ అధినేత స్పందించారు. జగన్ పొత్తు ఎప్పుడూ ప్రజలతోనే ఉంటుందని, ఏ పార్టీతో కూడా ఉండదని స్పష్టం చేయడమే కాదు వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఒంటరిగా బరిలోకి దిగుతానని స్పష్టం చేశారు. విపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆ దేవుని ఆశీస్సులు, ప్రజల మద్దతుతో మేనిఫెస్టోలో చెప్పిన పథకాలే కాదు చెప్పనవి కూడా అందజేస్తూ ఈ కరోనా క్లిష్ట సమయంలోనూ వాటిని కొనసాగిస్తున్నానని స్పష్టం చేశారు జగన్.ఇక ఆయన చెల్లెలు వైఎస్ షర్మిల కూడా తెలంగాణలో అధికారపార్టీతో తలపెడుతున్న విషయం తెలిసిందే. అంతేకాదు బీజేపీ బాణమంటూ టీఆర్ ఎస్ నేతలు చేస్తోన్న వ్యాఖ్యలపై ఘాటుగానే స్పందించారు. నాకంటూ సొంతంగా పార్టీ ఉందని, ఎవరి లబ్ది కోసమో నేను పార్టీలు పెట్టి, కుటుంబాన్ని వదిలి పాదయాత్రలు చేయాల్సిన అవసరం లేదన్నారు. అంతేకాదు పాదయాత్రలో ఈ పార్టీ ఆ పార్టీ అని అన్నీ పార్టీలను ఏకి పారేస్తుంది విమర్శలతో. టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ఘాటుగా విమర్శిస్తోంది. తండ్రి వైఎస్ సంక్షేమపాలన తిరిగి తెలంగాణలో తీసుకురావడమే తన లక్ష్యమని అందుకోసమే పార్టీ పెట్టి ప్రజల మధ్యనే ఉంటున్నానని చెప్పుకొచ్చారు. అవినీతిని ప్రశ్నిస్తే రెచ్చగొట్టినట్టేనా అని ప్రశ్నిస్తున్నారు. ఆడబిడ్డనని చులకనగా చూసినా, మాట్లాడినా ఊరుకునేది లేదని వార్నింగ్ ఇస్తూనే షర్మిల కేరాఫ్ తెలంగాణ గడ్డా.. ప్రజలే నా అడ్డా అని సమరశంఖం పూరిస్తోంది. ఇలా అన్నాచెల్లెల్లిద్దరూ ఒక్క మాటతో రాజకీయప్రత్యర్థులకు తమదైన స్టైల్లో వార్నింగ్ ఇవ్వడం విశేషం.

## జేసీ..కి కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం

అనంతపురం, డిసెంబర్ 2, తెలుగుదేశం పార్టీలో బాగా యాక్టివ్ గా ఎవరున్నారన్నారంటే.. జేసీ కుటుంబమనే విషయాన్ని అధినేత చంద్రబాబు సయితం అంగీకరిస్తారు. వైసీపీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే జేసీ బ్రదర్స్ యాక్టివ్ గా ఉన్నారు. పార్టీ కోసమో? లేదా తమ వ్యక్తిగత ప్రతిష్టను నిలుపుకోవడం కోసమో అన్నది పక్కన పెడితే తాడిపత్రిలో మాత్రం జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతల చేపట్టిన మరుసటి రోజు నుంచే అక్కడ టీడీపీ జెండా కనపడుతూనే ఉంది. తాడిపత్రిలో తమ ఆధిపత్యం నిలబెట్టుకోవడం కోసం పచ్చ జెండాను పట్టుకుని ఉండవచ్చు. కానీ వచ్చే ఎన్నికల్లో జేసీ కుటుంబానికి కొంత ఇష్టం కలిగించే, మరికొంత నష్టం కలగించే నిర్ణయాలను చంద్రబాబు తీసుకున్నట్లు తెలియవచ్చింది.. పసుపు జెండా ఎగరేసి... అంతెందుకు.. రాష్ట్రమంతటా మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ హవా వీస్తే ఒక్క తాడిపత్రిలో మాత్రం టీడీపీ జెండా ఎగిరింది. అదీ జేసీ బ్రదర్స్ మూలంగానే. జేసీ బ్రదర్స్ పార్టీ కార్యక్రమాలకు కూడా పెద్దగా హాజరు కారు. చంద్రబాబుతో నిత్యం టచ్ లో ఉండరు. ఎందుకంటే ఎన్నికల్లో టిక్కెట్ కోసం వెంపర్లాడాల్సిన పని వారికి లేదు. వారినే పిలిచి టిక్కెట్ ఇచ్చేంత శక్తి ఆ కుటుంబానికి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. అందుకే వారు పార్టీ హైకమాండ్ ను కూడా పెద్దగా పట్టించుకోరు. వారి పనల్లా తమ నియోజకవర్గంలో సొంత డబ్బులు వెచ్చించి అయినా తమ అనుచరులను కాపాడుకోవాలి. ఇప్పుడు కుటుంబంలో ఒకే టిక్కెట్ అనే విధానం కూడా జేసీ కుటుంబానికి వర్తించకపోవచ్చు. అలాగే నలభై శాతం యువతకే టిక్కెట్ల నినాదం కూడా తాడిపత్రిలో వినిపించకపోవచ్చు. పార్టీలో కొత్తగా వినిపిస్తున్న అంశం ఏంటంటే.. వచ్చే ఎన్నికలలో తాడిపత్రి నుంచి తిరిగి జేసీ ప్రభాకర్ రెడ్డిని పోటీ చేయాలని చంద్రబాబు భావిస్తున్నారు. జేసీ అస్మిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంచాలని కోరినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. జేసీ ప్రభాకర్ రెడ్డి అయితేనే గెలుపు ఖాయమని చంద్రబాబు ముందు నివేదికలు స్పష్టం చేస్తున్నాయంటున్నారు.

## జాతి వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు, నల్లజాతి సూరీడు, భారతరత్న నెల్సన్ మండేలా

**-నేడు ఆయన వర్ధంతి**

జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాలపాటు "రోబెన్" అనే ద్వీపంలో జైలు శిక్షను అనుభవించిన మండేలా, 20వ శతాబ్దపు అత్యంత సుప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందారు. దీంతో ఆయన, జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు ఒక సంకేతంలాగా నిలిచారు. జీవిత వివరాలను చూస్తే... నెల్సన్ రోలిహ్లాహ్లా మండేలా, దక్షిణాఫ్రికా దేశ మాజీ అధ్యక్షుడు. కేప్ ప్రాంతంలోని ఉమటా జిల్లా, మవెజో అనే ఊర్లో 1918, జూలై 18వ తేదీన ఈయన జన్మించారు. దక్షిణాఫ్రికాకు పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడిగా ఈయన కీర్తి గడించారు. అధ్యక్షుడు కాకమునుపు ఇతను జాతి వివక్ష వ్యతిరేఖ ఉద్యమకారుడిగా, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌కు, దానికి సాయుధ విభాగం అయిన "ఉంకోంటో విసిజ్వే"కు అధ్యక్షుడిగా పనిజేశారు.ఫిబ్రవరి 11, 1990లో జైలునుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీయంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారు. తన పూర్వపు శత్రువులనుండి కూడా ప్రశంసలు అందుకొన్నారు. వందకు పైగా అవార్డులు, సత్కారాలతో వివిధ దేశాలు, సంస్థలు ఈయనను గౌరవించాయి. వాటిలో 1993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది. స్వదేశంలో మండేలాను "మదిబా" అని వారి తెగకు సంబంధించిన గౌరవసూచకంతో పిలుస్తుంటారు.జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన శాంతియుత విధానాలు, అహింస, శత్రువును సంస్కారయుతంగా ఎదుర్కొనే పద్ధతి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని మండేలా చాలాసార్లు వెల్లడించారు. భారత దేశం కూడా మండేలాను "జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతి"తో సత్కరించింది.

# బద్వేల్ లో చెలరేగుతున్న బొగ్గు మాఫియా



బద్వేలు , బద్వేల్ కేంద్రంగా బొగ్గు మాఫియా గత కొంతకాలంగా చెలరేగిపోతుంది ఎటువంటి అనుమతులు లేకుండానే ప్రతిరోజు టన్నులకొద్ది బొగ్గు ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు ఇది చాలాకాలంగా నడుస్తుంది అడిగేవారు లేకపోవడంతో వారి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది బొగ్గు అక్రమంగా ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ ప్రతిరోజు లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం బద్వేల్ నియోజకవర్గం లో ఏడు మండలాలు ఉన్నాయి ఏడు మండలాల చుట్టూ విస్తారంగా అడవులు ఉన్నాయి ప్రధానంగా లంకమల్ల అభయారణ్యం బద్వేల్ కు అత్యంత సమీపంలో ఉంది బొగ్గు రవాణాకు కేవలం ఐదు మందికి మాత్రమే అటవీ అధికారులు అనుమతులు ఇచ్చారు వీరిలో కొందరు సబ్ ఏజెంట్లు నియమించుకొని వారి ద్వారా టన్నుల కొద్ది బొగ్గు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం గ్రామాలకు చుట్టుపక్కల ఉన్న తుమ్మ చెట్లను నరికి వాటిని బొగ్గుగా మార్చి తరలిస్తున్నారు అలాగే అడవుల్లో ఎంతో విలువైన అయినా భారీ చెట్లను నరికించి వాటిని బొగ్గుగా మారుస్తున్నారు అనుమతులు ఒకచోట అయితే మరోచోట చెట్ల నరికి వాటిని బొగ్గుగా మార్చడం ఎంతోకాలంగా జరుగుతుంది అట్టివ అధికారులకు సిబ్బందికి ఈ విషయం తెలిసి కూడా తెలియనట్లు ఉండడం ఆరోపణలకు కారణం అవుతుంది అనుమతులు అడ్డుపెట్టుకొని కూలీలను అడవుల్లోకి తీసుకువెళ్లి చెట్లను నరికిస్తున్నారు ఇప్పటికే అడవుల్లో ఎంతో విలువైన చెట్లు వీరి అత్యాశకు బలైపోయాయి ముఖ్య విషయం ఏమిటంటే ఎంతో విలువైన ఎర్రచందనం చెట్లు కూడా కూలీల చేత నరికించి ఎంతో రహస్యంగా బొగ్గు బస్తాల కింద పెట్టి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నట్లు సమాచారం బొగ్గు కంటే ఎర్రచందనం ఎంతో విలువైనది కావడంతో వీరి దృష్టి ఎర్రచందనం చెట్లపై పడింది ప్రపంచంలోనే అరుదైన ఎర్రచందనం చెట్లు లంక మల్ల అభయారణంలో ఉన్నాయి ఎకరాల కొద్ది ఎర్రచందనం చెట్లు లంక మల్ల అభయారణ్యంలో ఉన్నాయి ఈ విషయం కూడా అందరికీ తెలుసు బొగ్గు అనుమతుల అనుమతుల కాంట్రాక్టు పొందిన వారు తమ ఏజెంట్లు కూలీల ద్వారా ఎర్ర చందనం చెట్లు నరికించి వాటిని చిన్న చిన్న దుంగలుగా చేసి వాటిని అడవిలోనే ఒక రహస్య ప్రాంతంలో దాచి ఉంచుతారు బొగ్గు రవాణా కోసం బద్వేల్ లో లారీలు మాట్లాడుకొని వాటిని అడవిలోకి తీసుకువెళ్లి బొగ్గు బస్తాలు ఎక్కించక ముందే ఎర్రచందనం దుంగల్తో సగం పైగా నింపుతారు ఆ తరువాత వాటిపై బొగ్గు ఉన్న బస్తాలు వేస్తారు చూసేవారికి

## ఎటువంటి అనుమతులు లేకుండానే
## అక్రమంగా బొగ్గు రవాణా
## బొగ్గుతో పాటు ఎర్రచందనం అక్రమ రవాణా

బొగ్గు రవాణా అవుతున్నట్లు కనిపిస్తుంది లారీ వారు అనుకున్న చోటికి చేరితే అన్ని ఖర్చులు పోను లక్షల్లో మిగులుతుంది ఇలా ప్రతినెల 20 లారీల వరకు రవాణా జరుగుతూ ఉంటుంది ఇది కూడా అందరికీ తెలిసిన విషయమే గతంలో ఒకసారి బద్వేల్ మీదుగా ఐదు బొగ్గు లారీలు ఎటువంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు రవాణా అవుతుండడంతో ఈ విషయం సంబంధిత అధికారులకు తెలిసి కాపు కాసి పట్టుకున్నారు వాటిని ఒక ప్రాంతంలో దాచి ఉంచి భేరసారాలు కుదిరిన తర్వాత లక్షల రూపాయలు దండుకొని వాటిని వదిలిపెట్టారు అప్పట్లో ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది ఆ తరువాత ఈ విషయం ఉన్నత అధికారుల దృష్టికి రావడంతో చర్యలు తీసుకున్నారు కానీ జరగ వలచిన నష్టం అప్పటికే జరిగిపోయింది ఇప్పటికీ అలాంటి తంతు జరుగుతూనే ఉంది గతంలో గతంలో అనేక ఇబ్బందులు పడేవారు బొగ్గు అక్రమ రవాణా ఎర్రచందనం తరలించడం అలవాటు పడిన తర్వాత ఇప్పుడు కోటానుకోట్లకు పడగ లెత్తారు ఇది అందరికీ తెలిసిన సత్యమే వారు ఎవరు అనేది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు వీరి అక్రమాలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి

# సెంట్రింగ్ కార్మికుల పనులపై దాడులను సహించేది లేదు

## మున్సిపల్ సిబ్బందికి సిఐటియు హెచ్చరిక

కర్నూలు నగరంలో మున్సిపల్ సిటీ ప్లానింగ్ అధికారుల దాడులకు నిరసనగా కర్నూల్ నగర పాలక సంస్థ ముందు భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు ఈ ధర్నా కార్యక్రమానికి ఎస్ కాజా పాష అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి గౌస్ దేశాయ్ సిఐటియు నగర నాయకులు యం గోపాల్ మాట్లాడుతూ నిన్న జరిగిన సంఘటన మున్సిపల్ అధికారుల దౌర్జన్యాలకు పరాకాష్ట అన్నారు చిరంజీవి పార్క్ పక్కన ఉన్న అపార్ట్మెంట్ లో అంజాద్ ఖాద్రి అనే సెంట్రింగ్ కాంట్రాక్టర్ సెంట్రింగ్ పనుల నిమిత్తము రెండవ అంతస్తు స్లాబ్ వేయడానికి సిద్ధం చేసిన సెంట్రింగ్ పోల్స్ ను నిన్నటి దినం వీధి రౌడీల్లా వచ్చిన సిటీ ప్లానింగ్ అధికారి ప్రదీప్ కుమార్ తమ సిబ్బందితో వచ్చి దౌర్జన్యంగా సెంట్రింగ్ కర్రలను బలవంతంగా తొలగించి సెంట్రింగ్ పలకలను కూలగొట్టారు అందులో పని చేసే ఇద్దరు కార్మికులకు గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఎలాంటి హెచ్చరికలు లేకుండా మున్సిపల్ అధికారులు దాడులు చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు రోడ్లు పార్క్ స్థలాలను అక్రమంగా ఆక్రమించి పెద్దపెద్ద బిల్డింగులు నిర్మిస్తున్న వారి జోలికి వెళ్లకుండా కూలీ పనులు సెంట్రింగ్ పనులు చేస్తున్న కార్మికులపై ఇలాంటి దౌర్జన్యాలు చేస్తే భవిష్యత్తులో మున్సిపల్ అధికారులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు భవన నిర్మాణ కార్మిక సంఘం నగర గౌరవ అధ్యక్షులు టి రాముడు అధ్యక్ష కార్యదర్శులు కె సుధాకరప్ప ఆర్ నర్సింహులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఆటో కార్మికులు చిన్న వ్యాపారస్తులు సెంట్రింగ్ కార్మికులు ఇలా అనేక రకాలుగా పని చేస్తున్న కార్మికులను ఇబ్బంది పెడుతూ



దాడులకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న మున్సిపల్ అధికారులు చట్ట వ్యతిరేకమైన పనులు చేస్తున్నారని ఇలాంటివి కొనసాగితే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు నష్టపోయిన సెంట్రింగ్ కాంట్రాక్టర్ కు రెండు లక్షల నష్టపరిహారం చెల్లించాలని గాయపడిన సెంట్రింగ్ కార్మికులకు ఒక్కొక్కరికి 25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు దాడికి పాల్పడిన సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ ను సస్పెండ్ చేయాలని వారు కోరారు అనంతరం నగర పాలక సంస్థ మేనేజర్ చిన్న రాముడు గారికి వినతి పత్రం అందజేశారు. చిన్న రాముడు మాట్లాడుతూ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం న్యూ సిటి సహాయ కార్యదర్శి జి ఏసు నగర అధ్యక్షుడు యస్ అబ్దుల్లా యం దావీదు సుధాకర్ సెంట్రింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# గుట్కా ,భూకబ్జా,బెల్టు, ,ఇసుక, మాఫియా ఒక్క ఏపీ లోనేసీనియర్ తెలుగుదేశం నాయకులు

## ఉలిగయ్యమాజీ కేంద్ర మంత్రి కోట్ల ను విమర్శించే స్థాయి మీది కాదు రామయ్య



కౌతాళం : అభివృద్ధి చేతగాక, ఉన్నత పదవిలో ఉండి, రాష్ట్రానికి, ఇటు జిల్లాకి అభివృద్ధి చెయ్యడం చేతకాక మా నాయకుడు, మచ్చలేని మాజీ మంత్రి వర్యులను విమర్శించడం తగదని,మట్కా, గుట్కా, బెల్టు షాపులు, ఇసుక మాఫియా పుష్కలంగా జరిగేది ఒక్క ఏపీ లో నే అని అది మీరు గుర్తిస్తే బాగుంటది అని మంత్రాలయం తెలుగుదేశం సీనియర్ నాయకులు ఉలిగయ్య మండిపడ్డారు. స్థానిక నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. కర్నూల్ మేయర్ గా ఉంటు ఎంతవరకు అభివృద్ధి చేశారో బహిరంగంగా చెప్తారా.మీ నాయకుడు బయటకు రాలేని దీనస్థితిలో ఉన్నారు, ప్రజలు ఎక్కడ తిరగబడి కొడుతారో అనే భయంతో పోలీస్ వ్యవస్థను, బార్కెడ్ లను అడ్డుపెట్టుకొని వచ్చే మీరు మా నాయకుడి గురించి మాట్లాడుతారా...? దాదాపు 3 సంవత్సరాలు అవుతుంది రాష్ట్రాములో చిటికెడు మట్టి వెయ్యలేదు, ఒకానొక ప్రాజెక్టు లేదు, ఉన్న కంపెనీలు పక్క రాష్ట్రాలకు పారిపోతున్న పట్టించుకోని మీరు, వైసీపీ నాయకులు భూకబ్జా, లాండ్ , ఇసుక , మట్కా మాఫియా చెయ్యడనికి మాత్రమే ఉన్నారు తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదు అని, మూడు రాజధానిలని, ఎదేదో ప్రజలను మభ్య పెట్టి, మాయమాటలు చెప్పి పాలించాలని చూసే రోజులు పోయాయని ప్రజలు 2024 లో టీడీపీకే పట్టం కట్టి చంద్రబాబు ను సీఎం చెయ్యడం తథ్యం అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో లక్కీ గోవిందా ,దుర్గయ్య, యాంకన్న, మని, కురువ నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాడలో ఇదేం కర్మ కార్యక్రమం

పిఠాపురం రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన చూసి ఇదేమి కర్మ రాష్ట్రానికి అని రాష్ట్ర ప్రజలందరూ అనుకుంటున్నారని జగన్మోహన్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉన్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ విమర్శించారు.. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనపై ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దుర్గాడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వర్మ ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అరాచకాలను ప్రజల పడుతున్న ఇబ్బందులను ప్రజలకు వివరించారు అదేవిధంగా ప్రజల పడుతున్న కష్టాల్ని అడిగి తెలుసుకున్నారు

# ఆ హీరోని మామూలుగా ఆడుకోవడం లేదు!



కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన 'కేజీఎఫ్' ఏ క్షణాన పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ హిట్ అనిపించుకుని కాసులు వర్షం కురిపించిందో కానీ కన్నడ ఇండస్ట్రీ వర్గాలకు ఈ సినిమా సరికొత్త జోష్ ని అంతులేని ఆత్మ విశ్వాసాన్ని అందించింది. ఈ మూవీ తరువాత బ్యాక్ టు బ్యాక్ భారీ క్రేజీ సినిమాల నిర్మాణం ఊపందుకుంది. 'కేజీఎఫ్ 2' సంచలన విజయం తరువాత కన్నడ మేకర్స్ లో మరింత నమ్మకం జోర్ పెరిగాయి. దీంతో అక్కడ బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా సినిమాలకు శ్రీకారం చుట్టడం మొదలు పెట్టారు.రాఖీ నుంచి 'పుష్ప'లో వన్ ఆఫ్ ది విలన్ లలో ఒకడిగా నటించిన డాలీ ధనుంజయ వరకు ప్రతీ ఒక్క హీరో పాన్ ఇండియా జపం చేయడం మొదలు పెట్టారు. ఇప్పటిరే కన్నడంలో ఐదారు పాన్ ఇండియా సినిమాలు రిలీజ్ కి రెడీ అవుతున్న విషయం తెలిసిందే.రీసెంట్ గా 'కాంతార' కూడా బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో మరింత మంది స్టార్స్ పాన్ ఇండియా సినిమాలతో బాక్సాఫీస్ పై దండయాత్రకు రెడీ అవుతున్నారు. ఇదే ఊపులో కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కిచ్చా సుదీప్ తో కలిసి నటించిన మూవీ 'కబ్జ'.చంద్రు దర్శకత్వం వహిస్తూ అలంకార్ పాండ్యన్ తో కలిసి ఈ భారీ పీరియాడిక్ పాన్ ఇండియా మూవీని అత్యంత భారీ స్థాయిలో నిర్మించాడు. రీసెంట్ గా ఈ మూవీ తెలుగు టీజర్ ని విడుదల చేశారు. కేజీఎఫ్ కోలార్ మైన్స్ వాతావరణాన్ని తలపించిన ఈ మూవీ టీజర్ ని చూసిన వాళ్లంతా రాఖీ భాయ్ అడ్డాలో కబ్జా అంటూ కామెంట్ లు చేశారు. మరి కొంత మంది కేజీఎఫ్ కు కంటినేషన్ లా వుందే అని కూడా అన్నారు. ఈ మూవీని పాన్ ఇండియా సినిమాగా రిలీజ్ చేయబోతున్నారు.కన్నడ తెలుగు తమిళ మలయాళ హిందీ భాషలలోనూ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా గురువారం ఈ మూవీ హిందీ టీజర్ ని మేకర్స్ విడుదల చేశారు. 'కేజీఎఫ్' సిరీస్ సినిమాలకు బ్రహ్మరథం పట్టిన ఉత్తరాది ప్రేక్షకులు 'కబ్జ'ని ఇందులో నటించిన హీరో ఉపేంద్రని మాత్రం సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో ఆడుకోవడం మొదలు పెట్టారు. మళ్లీ 'కేజీఎఫ్' టీజర్ ని రిలీజ్ చేశారని కొంత మంది ట్రోల్ చేస్తుంటే మరి కొంత మంది రాఖీ భాయ్ లేకుండా 'కేజీఎఫ్ 3'ని తీశారా ఏంటీ? అని కామెంట్ లు చేస్తున్నారు.అంతే కాకుండా 'కేజీఎఫ్'లోని కొన్ని సీన్ లని లేపేసి ఈ సినిమా తీసినట్టుగా వుందని తీసిన సినిమానే ఎన్నిసార్లు తీస్తారని ఆడుకోవడం మొదలు పెట్టారు. 80 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఈ మూవీని హిందీలో అనంద్ పండిట్ మోషన్ పిక్చర్స్ వారు రిలీజ్ చేయబోతున్నారు. 1960 - 1984 మధ్య కాలంలో జరిగిన సంఘటనల సమాహారంగా రూపొందిన ఈ మూవీలో శ్రియ కబీర్ దుహన్ సింగ్ సముద్రఖని మనోజ్ బాజ్ పాయ్ తదితరులు నటిస్తున్నారు.

# సంక్రాంతి పోరు.. వారసుడు ఏం తక్కువ కాదు ఇదే సాక్ష్యం

టాలీవుడ్ నుండి సంక్రాంతి పోరు ఈ సారి కాస్త సీరియస్ గానే సాగబోతుంది. మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య సినిమాతో పాటు బాలయ్య వీర సింహారెడ్డి సినిమా కూడా సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతుంది. ఈ రెండు సినిమాలు కాకుండా దిల్ రాజు నిర్మాణంలో వంశీ పైడిపల్లి



దర్శకత్వంలో రూపొందుతున్న విజయ్ యొక్క వారసుడు సినిమా కూడా సంక్రాంతికి విడుదల కాబోతుంది.వీరసింహారెడ్డి మరియు వాల్తేరు వీరయ్య సినిమాల గురించే ఎక్కువ ప్రచారం జరుగుతోంది. వారసుడు సినిమా ను జనాలు పెద్దగా పట్టించుకుంటారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దిల్ రాజు వారసుడు సినిమాను డైరెక్ట్ తెలుగు సినిమా అంటూ ఎంత మొత్తుకున్నా కూడా డబ్బింగ్ సినిమా అన్నట్లుగానే చాలా మంది ఫీల్ అవుతున్నారు.వారసుడు సినిమా కచ్చితంగా సంక్రాంతికి విడుదల కాబోతున్న చిరు మరియు బాలయ్య సినిమాలకు గట్టి పోటీ ఇస్తుందనే నమ్మకంను దిల్ రాజు టీం వ్యక్తం చేస్తున్నారు. సినిమాకు ఉన్న బజ్ మరియు సినిమా యొక్క ఔట్ పుట్ నేపథ్యంలో వారసుడు సినిమా ఏకంగా 50 కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసిందనే వార్తలు వస్తున్నాయి.ఇప్పటి వరకు విజయ్ నటించిన ఏ ఒక్క సినిమా కూడా తెలుగు డబ్బింగ్ వర్షన్ 20 కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ కూడా చేయలేక పోయింది. అందుకే ఈ సినిమా కూడా అంతే అనుకున్నారు. కానీ వారసుడు ప్రీ రిలీజ్ బిజినెస్ 50 కోట్లు అవ్వడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తోంది.వాల్తేరు వీరయ్య మరియు వీర సింహారెడ్డి సినిమాలు రెండు కలిసి దాదాపుగా వంద వంద కోట్ల చొప్పున రెండు వందల కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేశాయి. వారసుడు సినిమా అందులో సగం 50 కోట్ల రూపాయల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది కనుక కచ్చితంగా ఆ సినిమాలకు వారసుడు ఏం తక్కువ కాదు అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు. విడుదల తర్వాత ఎవరి సత్తా ఎంత అనేది క్లారిటీ వస్తుందేమో చూడాలి.


# చరణ్..ఎన్టీఆర్ మధ్య నలిగిపోతున్న జాన్వీ!

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె సౌంత్ ఎంట్రీ కోసం ఎంతో ఎగ్జైట్ మెంట్ తో ఎదురుచూస్తోన్న సంగతి తెలిసిందే. తండ్ఇ బోనీ కపూర్ గ్రీన్



సిగ్నెల్ ఇవ్వాలి గానీ వచ్చి వాలిపోవడానికి రెడీగా ఉంది. సరైన కథ..హీరో దొరికితే? లాంచ్ అవ్వడమే ఆలస్యం అన్న చందంగా జాన్వీ మీడియాలో హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పటికే కొందరు హీరోల పేర్లు కూడా సూచించింది.యంగ్ టైగర్ ఎన్టీఆర్...మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి పని చేయాలని ఉందని ఉత్సాహాన్ని చూపించింది. అలాంటి ఆఫర్ కోసం వెయిట్ చేస్తోంది. ఇప్పటికే 'జగదీక వీరుడు అతిలోకసుందరి' సినిమా రీమేక్ చేస్తే గనుక అందులో చరణ్ సరసన జాన్వీ కపూర్ మాత్రమే నటించాలని ఓ శాసనమే చేసేసారు. అప్పట్లో చిరంజీవి-శ్రీదేవి..ఇప్పట్లో చరణ్-జాన్వీ అని అభిమానులు సైతం మైండ్ ఫిక్స్ చేసి పెట్టారు.ఇక యంగ్ టైగర్ కి జాన్వీ పర్ఫెక్ట్ జోడీగా నిలుస్తుంది. ఈ పెయిర్ సైతం తెరపై అందంగా ఆవిష్కరించవచ్చు అన్నది మేకర్స్ ప్లాన్. టైగర్ తో బుచ్చిబాబు సినిమా గనుక లాక్ అయితే అందులో జాన్వీని తీసుకుంటారని ప్రచారం సాగింది. బుచ్చిబాబు కథకి సైతం జాన్వీ పక్కాగా యాప్ట్ అవుతుందని విశ్లేషణ తెరపైకి వచ్చింది. కట్ చేస్తే అదే స్టోరీ ఇప్పుడు రామ్ చరణ్ వద్దకు వెళ్లింది.తారక్ స్థానంలో చరణ్ ఉన్నాడు. ఇప్పుడు జాన్వీని గనుక బుచ్చి బాబు తీసుకోవాలనుకుంటే? నారీ నారీ నడుము మురారీ అన్న చందంగా సీన్ కనిపిస్తుంది. ఎందుకంటే ఎన్టీఆర్ 30వ చిత్రానికి జాన్వీ కపూర్ ని తీసుకోవాలని దర్శకుడు కొరటాల కూడా ఉత్సాహం చూపిస్తున్నారు. అలియాభట్ ఎగ్జిట్ అయిన నేపథ్యలో ఆస్థానానికి జాన్వీ మాత్రం న్యాయం చేస్తుందని ఆయన భావిస్తున్నారు.ఆ రకంగా ఒకే దెబ్బకి రెండు పిట్టలు అన్న చందంగా జాన్వీకి రెండు అవకాశాలు వరించినట్లే. ఒకే సారి చరణ్..ఎన్టీఆర్ తో రొమాన్స్ చేసే అరుదైన అవకాశం దక్కినట్లే ఈ నారికి. ఇద్దరి లో ఎవరు ఫస్ట్ ఛాయిస్ వంటివి ఎంపికలు వచ్చినప్పుడు రివీల్ చేయడంలో ఒత్తిడి తప్పదు. ఆ సన్నివేశం కత్తి మీద సాములాగే ఉంటుంది. నారి నలిగిపోవాల్సిందే.

# బీపీ, గుండె జబ్బులు ఉన్నవారు ముల్లంగి ఎక్కువగా తినాలంట!



తెల్ల ముల్లంగిలోని పోషకాలు కంటి ఆరోగ్యానికి గ్రేట్ గా సహాయపడుతాయి. ముల్లంగిని శీతాకాలపు పంటగా తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. తెల్ల ముల్లంగిని సాంబార్ మరియు వేపుడు, చట్నీ వంటి ఆహారాలు తయారుచేయడానికి తరచుగా ఉపయోగిస్తారు. అయితే దీన్ని ఆకలి పుట్టించేలా కూడా తినవచ్చు. ఇందులో అధిక యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, మాంగనీస్ మరియు కరగని ఫైబర్ యొక్క గరిష్ట ప్రయోజనాన్ని అందిస్తుంది. శీతాకాలంలో,రాడిష్ లేదా ముల్లంగి ఇది భూమిలోప పండే గడ్డలు తరచుగా అందుబాటులో ఉంటాయి. పెద్ద మొత్తంలో క్యారెట్లు, క్యాబేజీ, తెల్ల ముల్లంగి మరియు ఆకలి పుట్టించేవి మరియు కూరగాయలు అందుబాటులో ఉన్నాయి. ౹వశ్రీబీణబీ అందుబాటులో ఉన్న ఈ కూరగాయలను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా ఈ పోషకాలను సద్వినియోగం చేసుకోవడం తెలివైన పని. తెల్ల ముల్లంగి ఈ జాబితాలో ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. ముల్లంగిని తీసుకోవడం ద్వారా రక్తపోటు తగ్గుదల గమనించవచ్చు మరియు అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది పథ్యసంబంధమైన సప్లిమెంట్. ఇందులోని పోషకాలు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మరియు రక్త నాళాలను బలోపేతం చేయడానికి కూడా సహాయపడతాయి. ముల్లంగిని సాంబారు, పల్య, వండిన మరియు కాల్చి వంటి అనేక రకాలుగా తినవచ్చు, కానీ దానిని తినడం ద్వారా గరిష్ట ప్రయోజనం పొందవచ్చు. రండి, ముల్లంగి తినడం వల్ల కలిగే లాభాలు ఏమిటో చూద్దాం... రక్తపోటును అదుపులో ఉంచుతుంది రక్తపోటును అదుపులో ఉంచుతుంది తక్కువ రక్తపోటు, ఎక్కువ ఇబ్బంది. తెల్ల ముల్లంగిలోని పొటాషియం మరియు ఇతర పోషకాలు రక్తపోటుకు ఉత్తమమైన ఆహారాలుగా పిలువబడతాయి, ఎందుకంటే అవి రక్తపోటును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. అతిగా నిద్రపోవడం వల్ల ప్రాణాపాయమైన 'ఈ' వ్యాధి వస్తుంది...!అతిగా నిద్రపోవడం వల్ల ప్రాణాపాయమైన 'ఈ' వ్యాధి వస్తుంది...! రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది: రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది: తెల్ల ముల్లంగిలోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని కలిగి ఉంటుంది. ఇది సాధారణ జలుబు, ఫ్లూ, దగ్గు మరియు ఇతర ఇన్ఫెక్షన్ల వంటి ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది. అలాగే, మీకు మంట మరియు వాపు ఉంటే, ముల్లంగి త్వరగా నయం చేస్తుంది. :గూగుల్ లో నెంబర్-1గా నిలిచిన ఈ రెసిపీని ఇంట్లోనే చేసెయ్యండి..:గూగుల్ లో నెంబర్-1గా నిలిచిన ఈ రెసిపీని ఇంట్లోనే చేసెయ్యండి... గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది ముల్లంగి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190